ప్రభాత
# సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 7 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### టాటా కార్లపై రూ. 1.55 లక్షల వరకు తగ్గింపు

తాజాగా ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 రేట్ల తగ్గింపు ప్రయోజనాలను వినియోగదా రులకు బదిలీ చేస్తూ ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ శుక్రవారం తన వాహనాలపై భారీ తగ్గింపు వివరాలను ప్రకటించింది. ప్యాసింజర్ వాహనాల ధరలను రూ. 75,000 నుంచి రూ. 1.55 లక్షల వరకు తగ్గించినట్టు తెలిపింది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. కంపెనీ అధికారిక వివరాల ప్రకారం, టాటా చిన్న కార్లలో టియాగో మోడల్‌పై రూ. 75 వేలు, టిగోర్‌పై రూ. 80 వేలు, ఆల్ట్రోజ్‌పై రూ. 1.10 లక్షలు తగ్గించింది. కాంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పంచ్ కారుపై రూ. 85 వేలు, నెక్సాన్‌పై రూ. 1.55 లక్షలు తగ్గించింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



## సివిల్స్‌పై సర్వే తప్పనిసరి!

- యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో 0.1 శాతమే సక్సెస్ రేటు
- తొలి ప్రయత్నంలోనే సత్తా చాటేవారు 7 శాతమే
- ఒకటి కంటే ఎక్కువ ప్రయత్నాల్లోనే 93 శాతం మంది విజయం... లక్షల్లో అభ్యర్థులు
- పెరుగుతున్నా ఖాళీల సంఖ్య స్వల్పమే
- ఏటా 1,000కి మించి పెరగని పోస్టులు
- ప్రిపరేషన్‌కు సుదీర్ఘకాలం వెచ్చించాలి

5లో

# కాంగ్రెస్‌లో తండ్లాట

- ఏ మార్గంలో వెళ్లాలన్న దానిపై కొరవడిన స్పష్టత
- రోజుకో మలుపు తిరుగుతున్న బీసీ రిజర్వేషన్ల అంశం
- పూటకో ఆలోచనతో స్థానిక నాయకత్వంలో గందరగోళం
- అభిప్రాయ సేకరణ కోసం రేపు టీపీసీసీ కార్యవర్గం భేటీ




సూర్య హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అగ్ని పరీక్షగా మారాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశం పార్టీకి కొరకరాని కొయ్యగా మారింది. అసలు ఎన్నికలకు వెళ్లాలో, వద్దో అర్థం కాని పరిస్థితుల్లో అధికార పార్టీకి చిక్కుకుంది. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు సంబంధించి రాష్ట్రపతి వద్ద ఆర్డినెన్స్, గవర్నర్ వద్ద ఉన్న బిల్లుల భవితవ్యం ఎటూ తేలకపోవటంతో ఎటూ తేల్చుకోలేని పరిస్థితిలో అధికార పార్టీ పడిపోయింది. ఒక దశలో వెంటనే ఎన్నికలకు వెళ్లాలని భావించినా.. తర్వాత ప్రభుత్వం మనసు మార్చుకుంది. గవర్నర్లు, రాష్ట్రపతి వద్దకు వెళ్లే బిల్లుల ఆమోదం విషయంలో సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు విచారణ తేలేవరకు వేచి ఉందామని నిర్ణయించింది. సుప్రీంకోర్టులో సానుకూల తీర్పు వస్తే తమ ఆర్డినెన్స్ చట్టం అవుతుందని, అప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చట్టబద్ధత చేకూరుతుందనే ఆలోచనకు వచ్చింది. దీంతో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ), మంత్రివర్గ సమావేశం, పార్టీ అంతర్గత భేటీలు, సీఎం, పీసీసీ చీఫ్, ఇతర సీనియర్ మంత్రుల సమావేశాల్లో వచ్చిన అభిప్రాయాలన్నింటినీ పక్కన పెట్టి ఎన్నికలకు మరికొంత సమయం వేచి ఉండాలనే నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. రాష్ట్ర పార్టీ నాయకత్వంతో పాటు ప్రభుత్వ పెద్దల ఆలోచన, నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీ కింది స్థాయి నాయకత్వాన్ని గందరగోళంలోకి నెడుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఎన్నికలకు - మిగతా2లో



## 10న రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రధాని భేటీ

- 11న కూడా ఎంపీలు, ముఖ్యనేతలతో చర్చలు
- పాల్గొననున్న అమిత్ షా, జేపీ నడ్డా
- తెలంగాణలో అధికార సాధన వ్యూహంపై చర్చ!

సూర్య హైదరాబాద్

ఈ నెల 10, 11 తేదీల్లో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ముఖ్యనేతలతో ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశం కానున్నారు. తెలంగాణలో బీజేపీ 'యాక్షన్ ప్లాన్'ను ఖరారు చేసేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ భేటీకి ముందే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు శని, ఆదివారాల్లో నడ్డా ఆధ్వర్యంలో రాష్ట్ర ఎంపీలకు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ వరుస భేటీలతో బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లకే పరిమితమైనా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో - మిగతా2లో



## 'ఇండియా' కూటమిలో కొత్త భాగస్వాములు

- ఇండియా కూటమి మధ్య కుదిరిన సీట్ల పంపకాలు
- రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు, వికాశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ)లతో పాటు ఆర్జేఎల్‌జేపీకి కూడా సీట్లు కేటాయింపు
- ర్జేడీ తమ కోటా నుంచి జేఎంఎంకు సీట్లు

5లో

## ట్రంప్ వ్యాఖ్యలను అభినందించిన మోదీ



- ట్రంప్ భావాలను, ఇరు దేశాల సంబంధాలపై సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నా
- భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి
- అంతకు ముందు.. భారత్, రష్యాలు అమెరికాకు దూరం అవుతున్నట్లు అనిపిస్తోందంటూ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యా

5లో

## పారిశ్రామిక వెలుగులు... ప్రైవేటులో కొలువులు

- 2024లో రూ.40,832 కోట్లతో 18 పరిశ్రమలు..
- 2025లో రూ.1,78,950 కోట్లతో 26 ప్రాజెక్టులకు ఒప్పందాలు
- దావోస్ ఒప్పందాల పురోగతిపై ముఖ్యమంత్రికి పరిశ్రమల శాఖ నివేదిక
- 74,350కి పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడి

సూర్య హైదరాబాద్

రాష్ట్రంలో నైపుణ్యమున్న నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో భారీగా ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని పరిశ్రమల శాఖ స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో గత రెండేళ్లలో దావోస్‌లో చేసుకున్న పెట్టుబడులు సానుకూల ఫలితాలను ఇస్తున్నట్లు పేర్కొంది. "ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) సదస్సులో భాగంగా 2024లో రూ.40,832 కోట్లతో 18 పరిశ్రమలతో.. 2025లో రూ.1,78,950 కోట్లతో 26 పరిశ్రమలతో పెట్టుబడులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ఫలితంగా.. తెలంగాణలో 74,350కి పైగా ఉద్యోగావకాశాలు - మిగతా2లో



## భక్తులతో కరచాలనం చేస్తూ... సెల్ఫీలు దిగుతూ



- హుస్సేన్‌సాగర్‌ని ఆకస్మికంగా సందర్శించిన సీఎం
- సామాన్యుడిలా నిమజ్జన వేడుకను వీక్షించిన రేవంత్‌రెడ్డి



## నాలుగు స్లాబ్‌లు బీజేపీ నిర్ణయం కాదు

- జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు నాలుగు స్లాబులు ఉండాలని తీసుకున్న నిర్ణయం బీజేపీదో, అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీదో కాదు
- రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికారతా కమిటీ తీసుకున్న నిర్ణయం
- కాంగ్రెస్ మంత్రులు కూడా రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికారతా కమిటీలో ఉన్నారు

5లో

## ప్రశాంతంగా గణేశుల నిమజ్జనం

- ఆలస్యమైనా.. త్వరగా ముగిశాయి!
- తన కార్యాలయంలో పరిస్థితిని సమీక్షించిన డీజీపీ



సూర్య హైదరాబాద్

ఖైరతాబాద్ మహా గణపతి, బాలాపూర్ వినాయకుడి శోభాయాత్రలు ప్రశాంతంగా ముగిశాయి. ఖైరతాబాద్ గణేశ్ శోభాయాత్ర ఉదయం 6.30కి ప్రారంభించాల్సి ఉండగా, 7.30కి ప్రారంభమైంది. ని మజ్జనం మధ్యాహ్నం 1.30కి పూర్తికావాలని - మిగతా2లో

# పారిశ్రామిక వెలుగులు... ప్రైవేటులో కొలువులు

-మొదటిపేజీ తరువాయి

లభిస్తాయి. ఇందులో 50%కు పైగా ఐటీలోనే ఉన్నాయి. ఐటీ, డేటా సెంటర్లు, ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్, ఏరోస్పేస్ వంటి రంగాల్లో పెట్టుబడులు రాగా.. వీటిల్లో ఇప్పటికే సుమారు 70 శాతానికి పైగా ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి. మిగిలినవి వివిధ దశల్లో పురోగమనంలో ఉన్నాయి. అందులో తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా... పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు రాష్ట్రంలో పూర్తయితే.. తెలంగాణ ఈ రంగంలో లీడర్‌గా ఆవిర్భవిస్తుంది. ఈ ఎంవోయూలు తెలంగాణను ఆసియా ప్రాంతీయ డేటా సెంటర్ హబ్‌గా మారుస్తాయి. ఇవి రాష్ట్ర జీడీపీకి రెండు శాతం నుంచి శాతం వృద్ధిని ఇచ్చే అవకాశాలు ఉన్నాయి" అని పరిశ్రమల శాఖ తన నివేదికలో పేర్కొంది. ఐటీ, పరిశ్రమల శాఖతో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో దావోస్ ఒప్పందాల పురోగతిపై పరిశ్రమల శాఖ సమగ్ర నివేదికను అందజేసింది. కొన్నింటికి భూముల కేటాయింపు, స్థలాల కొనుగోలు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ల సమర్పణ వంటి ప్రక్రియలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. అత్యధిక ఒప్పందాలు అమల్లోకి రావడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశ్రమల శాఖ అధికారులను అభినందించారు. రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తే రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపించొచ్చని వారికి సూచించారు.

**2024లో ఒప్పందాల్లో ముఖ్యమైనవి.. ప్రస్తుత స్థితి**

అదానీ గ్రూప్(మిసైల్ షెల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్.. కౌంటర్ డ్రోన్ ఫెసిలిటీ) రూ.1,000 కోట్లు, 1,000 ఉద్యోగాలు. మిసైల్ షెల్ యూనిట్ పనిచేస్తోంది. కౌంటర్ డ్రోన్ యూనిట్ కూడా చిన్న స్థాయిలో పనిచేస్తోంది.

టాటా టెక్నాలజీస్(అడ్వాన్స్డ్ టెక్ స్కిల్లింగ్ సెంటర్లు): రూ.1,500 కోట్లు. 65 ఐటీఐల్లో స్థాపన లక్ష్యం. 40 సెంటర్లు పూర్తి.

అరజెన్ లైఫ్ సైన్సెస్(ఆర్అండ్‌డీ క్యాంపస్): రూ.2,000 కోట్లు. మల్లాపూర్‌లో ఏర్పాటుకు నిర్మాణం ప్రారంభం. ఈ ఏడాది చివరి నాటికి ఆచరణలోకి.

ఇన్నోవెరా ఫార్మాస్యూటికల్స్(బల్క్ డ్రగ్ యూనిట్): రూ.400 కోట్లు. సూర్యాపేటలో ఈ యూనిట్‌కు గత ఏడాది ఫిబ్రవరిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. నిర్మాణం శరవేగంగా జరుగుతోంది.

వెబ్‌వర్క్స్(డేటా సెంటర్): రూ.5,200 కోట్లు. 10 మెగావాట్ల సామర్థ్యంతో డేటాసెంటర్ నిర్మాణం పూర్తి.

అదానీ గ్రూప్(పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు): రూ.5,000 కోట్లు. ప్రతిపాదన సమర్పణ. సర్వేకు సిద్ధం.

జేఎస్‌డబ్ల్యూ గ్రూప్(పంప్డ్ స్టోరేజ్): రూ.9,000 కోట్లు. భూమి మార్పు ప్రక్రియ కొనసాగుతోంది.

అదానీ గ్రూప్(డేటా సెంటర్): రూ.5,000 కోట్లు. 600 ఉద్యోగాలు. భూమి సేకరణ జరుగుతోంది.

అదానీ గ్రూప్(సిమెంట్ గ్రైండింగ్ యూనిట్): రూ.1,400 కోట్లు. 4,000 ఉద్యోగాలు. స్థానికంగా వ్యతిరేకతతో ఆలస్యం.

గోద్రెజ్(ఆగ్రోకెమికల్స్ ప్లాంట్): రూ.1,000 కోట్లు. భూమి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.

బీఎల్ ఆగ్రో(ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ): రూ.500 కోట్లు. 5,000 ఉద్యోగాలు. స్థలం ఎంపిక తుది దశలో ఉంది.

గోడి ఎనర్జీ(లిథియం సెల్ మాన్యుఫ్యాక్చరింగ్): రూ.8,000 కోట్లు. 6,000 ఉద్యోగాలు. సంస్థ నిధుల సమీకరణలో జాప్యం.

2025 ఒప్పందాల్లో ముఖ్యమైనవి...

హెచ్‌సీఎల్ టెక్(ఐటీ విస్తరణ): 5,000 ఉద్యోగాలు. క్యాంపస్ ఫిబ్రవరి 2025లో ప్రారంభమైంది.

ఇన్ఫోసిస్(ఐటీ క్యాంపస్ విస్తరణ): 17,000 ఉద్యోగాలు. ప్రస్తుతం రూ.500 కోట్ల పెట్టుబడితో అదనంగా 5,000 మంది ఉద్యోగుల కోసం విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఇది 2026 నాటికి పూర్తవుతుంది. రెండోదశలో రూ.250 కోట్ల పెట్టుబడితో మరో 5,000 మంది ఉద్యోగుల కోసం 2028లో పనులు పూర్తి చేయనున్నారు. రాబోయే పదేళ్లలో రూ.400 కోట్ల పెట్టుబడితో అదనంగా 7,000 మంది ఉద్యోగుల కోసం మరో దశ ప్రణాళికను రూపొందించారు.

అమెజాన్ వెబ్ సర్వీసెస్(డేటా సెంటర్ల విస్తరణ): రూ.60,000 కోట్లు. భూమి కేటాయింపు.

సిట్రల్‌ఎస్(డేటా సెంటర్): రూ.10,000 కోట్లు. 3,600 ఉద్యోగాలు. భూమి కేటాయింపు.

బ్లాక్‌స్టోన్ లుమినాం జేసీకే ఇన్‌ఫ్రా(డేటా సెంటర్): రూ.4,500 కోట్లు. భూమి కేటాయింపు.

జేఎస్‌డబ్ల్యూ గ్రూప్(యూఏవీ మాన్యుఫ్యాక్చరింగ్): రూ.800 కోట్లు. 200 ఉద్యోగాలు. నిర్మాణం ప్రారంభం.

యూనిలీవర్(ఆయిల్ పామ్ ప్రాసెసింగ్): కామారెడ్డిలో పనులు ప్రారంభమయ్యాయి.

విప్రో(ఐటీ క్యాంపస్ విస్తరణ): 5,000 ఉద్యోగాలు. త్వరలో భూహక్కుల ప్రక్రియ పూర్తిచేసి నిర్మాణాలు చేపడతారు.

టిల్‌మన్ గ్లోబల్ హోల్డింగ్స్(డేటా సెంటర్): రూ.15,000 కోట్లు. భూ సేకరణ.

ఉర్సా క్లస్టర్స్(డేటా సెంటర్): రూ.5,000 కోట్లు. భూమి సేకరణ.

సిఫీ టెక్నాలజీస్(డేటా సెంటర్): రూ.10,000 కోట్లు. భూమి మార్పునకు అనుమతి.

సన్ పెట్రోకెమికల్స్(పంప్డ్ స్టోరేజ్, సోలార్): రూ.45,500 కోట్లు, 7,000 ఉద్యోగాలు. సర్వే పూర్తి.

మైత్రా ఎనర్జీ(సోలార్ సెల్స్, మాడ్యూల్స్): రూ.7,000 కోట్లు. 2,500 ఉద్యోగాలు. భూమి ఎంపిక.

రామ్‌కీ గ్రూప్(ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ పార్క్): రూ.3,000 కోట్లు. స్థలం ఎంపిక.

రామ్‌కీ గ్రూప్(ఎకో–టౌన్): రూ.1,000 కోట్లు, స్థలం ఎంపిక.

స్కైరూట్ ఏరోస్పేస్ (రాకెట్ మాన్యుఫ్యాక్చరింగ్): రూ.500 కోట్లు, 800 ఉద్యోగాలు. భూమి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.

మేఘా ఇంజినీరింగ్(పంప్డ్ స్టోరేజ్): రూ.11,000 కోట్లు. 1,250 ఉద్యోగాలు. సర్వే పెండింగ్.

మేఘా ఇంజినీరింగ్(ఎనర్జీ స్టోరేజ్): రూ.3,000 కోట్లు. 4,000 ఉద్యోగాలు. డీపీఆర్ పెండింగ్.

రామ్‌కీ గ్రూప్(డ్రై పోర్ట్): రూ.1,000 కోట్లు. స్థలం ఎంపిక.

మేఘా ఇంజినీరింగ్(వెల్‌నెస్ సెంటర్): రూ.1,000 కోట్లు. 2,000 ఉద్యోగాలు. డిజైన్ ఫేజ్.

# కాంగ్రెస్‌లో తండ్లాట

-మొదటిపేజీ తరువాయి

వెళ్లడమేనన్న సంకేతాలు పార్టీ నుంచి వస్తుండగా, ఉన్నట్టుండి ఎన్నికలు వాయిదా పడతాయనే సమాచారంతో కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఎన్నికలపై స్పష్టత లేకపోవడంతో స్థానికంగా వస్తున్న రాజకీయ విమర్శలను తిప్పికొట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇంత చేసిన తర్వాత పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఎన్నికలకు వెళ్లడం మంచిది కాదని అభిప్రాయపడుతున్నారు. స్థానిక ఎన్నికల విషయంలో ఓ టైమ్‌లైన్ ఏర్పాటు చేసుకుని వెళ్లడమే మంచిదని సూచిస్తున్నారు.

**రేపు కార్యవర్గ సమావేశం**

స్థానిక ఎన్నికలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయడంతో పాటు వారి అభిప్రాయాలు సేకరించేందుకు టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. గాంధీభవన్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు పీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ హాజరు కానున్నారు. పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జీలు, అనుబంధ సంఘాల చైర్మన్‌లు, కార్పొరేషన్ల చైర్మన్లు ఇతర నాయకులకు ఈ సమావేశానికి రావాలని ఇప్పటికే సమాచారం అందింది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పోస్టులు, పార్టీ కమిటీలు, జైబాపూ%–%జైభీం%–%జై సంవిధాన్ కార్యక్రమ నిర్వహణపై చర్చ జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# పాడి, ఆక్వా రంగాలకూ 'ఫసల్ బీమా'

**పంట కోతల తర్వాత నష్టాలకూ పథకం వర్తింపు**

**ప్రతి రైతుకు గుర్తింపు కార్డు, భూమికి జియోట్యాగింగ్**

**కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ నిర్ణయం**

హైదరాబాద్



ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై)ను కేంద్ర ప్రభుత్వం మరింత విస్తరించనుంది. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల సమయంలో రైతులకు భరోసా కల్పించడానికి అమలు చేస్తున్న ఈ పథకాన్ని పాడి, ఆక్వారంగాలకూ వర్తింపజేయాలని, కోతల తర్వాత కూడా బీమాను కొనసాగించాలని నిర్ణయించింది. అదేసమయంలో ప్రత్యేక నియంత్రణ సంస్థను ఏర్పాటు చేసి... పథకం అమలు, పర్యవేక్షణ, క్లెయిమ్‌ల చెల్లింపుల్లో కృత్రిమమేధను ఉపయోగించనుంది. ఏటా 4 కోట్ల మంది రైతుల నమోదుతో పీఎంఎఫ్‌బీవై ప్రపంచంలోనే అతిపెద్ద పంటల బీమా పథకంగా గుర్తింపు పొందింది. ప్రీమియం పరంగా ప్రపంచంలో మూడో అతిపెద్దది. మొదట్లో తృణ, పప్పుధాన్యాలు, నూనెగింజలు, వార్షిక వాణిజ్య పంటలకే వర్తించేది. పథకాన్ని పునర్ వ్యవస్థీకరించి వాతావరణ–ఆధారిత పంటల బీమా పథకంగా మార్చాక ఉద్యాన(పండ్లు, కూరగాయలు) పంటలూ చేరాయి. వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ, మంచు, వడగళ్లు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులతో పంటలకు నష్టం జరిగినా రక్షణ కల్పిస్తోంది. మొదట్లో పంట రుణాలున్న వారికే ఈ పథకం వర్తించేది. తర్వాత రుణాలు లేని వారిని జత చేశారు. స్థానిక పంటల నష్ట ప్రమాద అవసరాలకు అనుగుణంగా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం స్వేచ్ఛ కల్పించింది.

**ఆధునిక సాంకేతికతకు అవకాశం**

దిగుబడుల కచ్చిత అంచనాలు, క్లెయిమ్‌ల సత్వర చెల్లింపులకు టెక్నాలజీని అనుసంధానం చేయాలని కేంద్రం నిర్ణయించింది. పంటల రియల్ టైం ఫొటోలు, సమాచార సేకరణ, సాంకేతికత ద్వారా దిగుబడి అంచనా వ్యవస్థ, వాతావరణ సమాచార నెట్‌వర్క్, డేటా సిస్టమ్స్ విధానాలను చేపట్టనుంది. మొత్తం సాగు చేసిన విస్తీర్ణంలో 70% పంట కోత ప్రయోగాల(సీసీఈ) విధానాన్ని, మిగిలిన 30 శాతానికి సాంకేతికతను ఉపయోగిస్తుంది. పంటల మొత్తం విస్తీర్ణం నమోదు, నష్టం అంచనా, క్లెయిమ్‌ల పరిష్కారానికి కృత్రిమ మేధను వాడుతుంది. బీమా చేసిన ప్రతీ రైతుకు గుర్తింపుకార్డును ఇచ్చి, వారి భూమికి జియోట్యాగింగ్ చేస్తుంది. పీఎంఎఫ్‌బీవై వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదుతో సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తుంది.

**విత్తన దశ నుంచి అమ్మకాల వరకు...**

కోతల అనంతరం చాలామంది రైతులు దిగుబడులను పొలాలు, ఇళ్ల వద్ద నిల్వ చేస్తున్నారు. అకాల వర్షాలతో అవి తడిసిపోతున్నాయి. మార్కెట్ యార్డులకు తీసుకెళ్లినవీ కొట్టుకుపోతున్నాయి. మార్కెట్లలో హెచ్చుతగ్గులతో కొన్నిసార్లు సరకులకు సరైన ధరలు రావడం లేదు. ఈ సమస్యలను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం కోతల అనంతరం రైతు మొత్తం పంటలను అమ్ముకునే వరకు పథకం వర్తింపజేయాలని నిర్ణయించింది.

**'అనుబంధాల'కు వెన్నుదన్నుగా...**

భారీ వర్షాలు, వరదలు, పిడుగుపాట్లతో అన్నదాతలు పశు సంపదను కోల్పోతున్నారు. మరో అనుబంధ రంగమైన ఆక్వాకు సైతం నష్టం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో పశుపోషకులు, మత్స్యకారుల నుంచి వచ్చిన వినతుల మేరకు వ్యవసాయ అనుబంధరంగాల కేటగిరీ కింద పశువులకు, ఆక్వాకు ఈ పథకం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## 10న రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రధాని భేటీ

-మొదటిపేజీ తరువాయి

సమానంగా 8 సీట్లు గెలుచుకోవడం, అనంతరం 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని గెలుచుకోవడంతో రాష్ట్రంలో పార్టీకి ఆదరణ పెరుగుతోందని బీజేపీ అగ్ర నాయకత్వం భావిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, కార్యవర్గ కూర్పుపై సందిగ్ధత, అసంతృప్తులు, సమన్వయ లేమి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వమే సీబీఐ విచారణ కోరటంతో దీనిని అవకాశంగా మార్చుకోవాలని ఇప్పటికే ముఖ్య నేతలు ఉద్బోధ చేసినట్టు సమాచారం. అంతర్గత, బహిర్గత సమస్యలతో బీఆర్ఎస్ బలహీనపడటంతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు ఇదే మంచి తరుణమని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాలని భావిస్తున్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని రాష్ట్ర పార్టీకి నాయకత్వం నిర్దేశించినట్టు సమాచారం. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి మరింత మందిని చేర్చుకునే పనిని వేగవంతం చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆపరేషన్ ఆకర్ష్‌కు మరింత పదును పెడుతున్నట్లు సమాచారం. మరోవైపు స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్లను అధిక సంఖ్యలో గెలిపించుకుని సత్తా చాటాలని వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తలను పెద్దసంఖ్యలో చేర్చుకునేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్టు సమాచారం.

## భక్తులతో కరచాలనం చేస్తూ... సెల్ఫీలు దిగుతూ

హైదరాబాద్

ఎలాంటి హంగూ ఆర్భాటాలు ఎక్కువ మంది భద్రతా సిబ్బంది లేకుండా ఒక సామాన్యుడిలా హుస్సేన్‌సాగర్ వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ప్రాంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. ట్రాఫిక్ నిలిపివేత, వాహనాల దారిమళ్లింపులు లేకుండా కేవలం మూడు వాహనాల కాన్వాయ్, నలుగురైదుగురు వ్యక్తిగత సిబ్బందితో ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్(నెక్లెస్ రోడ్డు)లో ఖైరతాబాద్ వినాయకుడిని నిమజ్జనం చేసిన క్రేన్–4 వద్దకు సీఎం చేరుకున్నారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తుల మధ్య చేరుకుని... శోభాయమానంగా సాగుతున్న గణనాథుల నిమజ్జన వేడుకను వీక్షించారు. నిమజ్జన ఏర్పాట్ల గురించి సీఎంకు కలెక్టర్ హరిచందన వివరించారు. ఆ తరువాత భక్తులకు అభివాదం చేస్తూ, వారితో కరచాలనం చేస్తూ ఆయన ముందుకు కదిలారు. కొంతదూరం వారితో కలిసి కాలినడకన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఏర్పాట్లు ఎలా ఉన్నాయని వారిని ఆరా తీశారు. కారు డోరు వద్ద నిలబడి భక్తులకు అభివాదం చేస్తూ సచివాలయం వరకు వెళ్లారు. వినాయకులకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపైకి ముఖ్యమంత్రిని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఆహ్వానించారు. కండువా వేసి సన్మానించారు. భక్తులను ఉద్దేశించి మాట్లాడాలని కోరగా ఆయన సున్నితంగా తిరస్కరించారు. 'గణపతి బప్పా మోరియా' అని నినదించారు. భక్తులతో కరచాలనం చేస్తూ.. సెల్ఫీలు దిగుతూ ఉత్సాహపరిచారు. శోభాయాత్ర ప్రశాంతంగా సాగేందుకు కృషి చేస్తున్న అన్ని విభాగాల సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యేవరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. సీఎం వెంట ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి ఉన్నారు. గతేడాది కూడా నిమజ్జన ఏర్పాట్లను రేవంత్‌రెడ్డి పరిశీలించారు.

## ప్రశాంతంగా గణేశుల నిమజ్జనం



-మొదటిపేజీ తరువాయి

టార్గెట్‌గా పెట్టుకున్నా 1:05 గంటలకే పూర్తి చేయగలిగారు. ఇక, బాలాపూర్ గణపతి శోభాయాత్ర కొన్ని అడ్డంకుల వల్ల రెండు గంటలు ఆలస్యమైనా సాయంత్రం 6:11 గంటలకు నిమజ్జనం పూర్తి చేశారు. నగరంలో మొత్తం 12,030 విగ్రహాలు నమోదు కాగా శుక్రవారం వరకు 7,500, శనివారం సాయంత్రానికి మరో 650 నిమజ్జనమయ్యాయి. పెద్ద విగ్రహాల్లో ఇంకా 4,500 విగ్రహాల నిమజ్జనం కావాల్సి ఉంది.

**ప్రశాంతంగా నిమజ్జనాలు: డీజీపీ**

రాష్ట్రంలో గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుగుతోందని డీజీపీ డాక్టర్ జితేందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వి నాయక విగ్రహాల నిమజ్జనాల ప్రక్రియను.. శనివారం డీజీపీ తన కార్యాలయంలో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో సమీక్షించారు. అనంతరం శాంతి భద్రతల అదనపు డీజీ మహేశ్ ఎం భగవత్, పీఅండ్ ఎల్ఐజీ ఎం.రమేశ్, శాంతి భద్రతల ఏఐజీ రమణకుమార్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో నిమజ్జనోత్సవాలను సీనియర్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే చేస్తూ, డీజీపీ కార్యాలయం, బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. భద్రత విధుల్లో పోలీసులతో పాటు ఎక్సైజ్, అటవీ, ఆర్పీఎఫ్, టీజీఎస్పీ బెటాలియన్లు తదితర శాఖల సిబ్బంది కూడా పాల్గొంటున్నారని చెప్పారు. ఈసారి ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా నిమజ్జనం విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులు సూచిస్తున్న భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని డీజీపీ కోరారు.

**బాలాపూర్ లడ్డూ రూ.35 లక్షలు**

**సొంతం చేసుకున్న దశరథ్‌గౌడ్**

బడంగ్‌పేట్: ఎంతో ఉత్కంఠగా ఎ దురు చూసిన బా లాపూర్ గణనాథు డి లడ్డూను కర్మన్ ఘాట్‌కు చెందిన చైతన్య స్టీల్, సి మెంట్ వ్యాపారి లింగాల దశరథ్ గౌడ్ రూ.35 లక్షలకు వేలంపాటలో సొంతం చేసుకున్నారు. గతేడాది కన్నా ఈసారి రూ.5 లక్షలు అధికంగా పలకడం విశేషం. ఈ సందర్భంగా బాలాపూర్ ఉత్సవ సమితి అధ్య క్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి.. లడ్డూ గ్రహీతను ఘనంగా సన్మానించారు.

# సివిల్స్‌పై సర్వే తప్పనిసరి!

దేశంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ పరీక్షలను 'మదర్ ఆఫ్ ఆల్ ఎగ్జామ్స్'గా భావిస్తారు. సివిల్ సర్వీస్ పరీక్షల ద్వారానే ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), తదితర సర్వీసుల్లో పోస్టులను భర్తీ చేస్తారు. దేశంలోనే అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లక్ష్యంగా ఏటా లక్షలాది మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.

ఏటా దాదాపు వెయ్యి ఖాళీలు మాత్రమే అందుబాటులో ఉంటున్నా సుమారు 11 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అంతటి పోటీపరీక్షలో నెగ్గాలంటే పట్టుదల, అకుంఠిత దీక్ష, కఠోర శ్రమ, జనరల్ స్టడీస్, సంబంధిత సబ్జెక్టులపైన పట్టు తప్పనిసరి. చాలా తక్కువ సక్సెస్ రేటు మాత్రమే ఉన్న ఈ పరీక్షల్లో విజయం కోసం ఏళ్ల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. మొదటి ప్రయత్నంలోనే ఏదో ఒక సర్వీసును దక్కించుకుంటున్నవారు కేవలం 7 శాతం మాత్రమే ఉంటున్నారు. మిగతా 93 శాతం మందికి ఒకటి కంటే ఎక్కువ ప్రయత్నాలు అవసరమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో సుదీర్ఘ కాలం కొనసాగే ఈ పరీక్షల ప్రిపరేషన్ యువతపై అధిక భారాన్ని మోపుతూ వారు నేర్చుకునే సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. 'యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే లక్షలాది మంది యువత కృషి, సమయం వృథా అవుతోంది. వారిపై ఒత్తిడి, వ్యయప్రయాసలు పెరుగుతున్నాయి. ఏళ్ల తరబడి సుదీర్ఘ ప్రిపరేషన్ యువత నేర్చుకునే సామర్థ్యాన్ని, వారి విమర్శనాత్మక ఆలోచనను హరించివేసే ప్రమాదముంది.

దరఖాస్తులు పెరుగుతున్నప్పటికీ ఆ మేర పెరగని ఖాళీలు యూపీఎస్సీని ప్రెషర్ కుక్కర్‌గా మార్చాయి. అంతిమంగా ఈ స్థితి కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు లాభం చేకూర్చుతోంది. యూపీఎస్సీ పరీక్ష విధానంపై దేశవ్యాప్తంగా తప్పనిసరిగా చర్చ జరగాలి. దేశంలో యువతతోపాటు అన్ని వైపుల నుంచి అభిప్రాయాలు స్వీకరించాలి. దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించాలి' అని నిపుణులు, విద్యావేత్తలు కోరుతున్నారు.

**ఖాళీలు కొన్నే.. అభ్యర్థులు లక్షల్లో..**

ఐఏఎస్, ఐపీఎస్ తదితర సర్వీసుల్లో చేరి ప్రజాసేవ చేయాలనుకునే అభ్యర్థులు సివిల్స్‌ను ఒకప్పుడు కఠినమైన పరీక్షగా భావించేవారు. కానీ ఇప్పుడు ఈ పరీక్షలు యుద్ధాన్ని తలపిస్తున్నాయి. కేవలం కొన్ని ఖాళీల కోసం ఏటా లక్షలాది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 2000 సంవత్సరంలో ఒక్కో ఖాళీకి 365 మంది పోటీపడేవారు. ఇటీవల ఈ పోటీ మరింత అధికమైంది. 2020%–%23 మధ్య ఏటా దాదాపు 11.3 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఖాళీలు మాత్రం ఏటా దాదాపు వెయ్యి మాత్రమే ఉన్నాయి.

**చాలా తక్కువ విజయశాతం**

అత్యంత కఠినమైన పరీక్ష అయిన యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు విజయం కోసం కొన్నేళ్లపాటు వేచిఉండాల్సి వస్తోంది. 2013కు ముందు ప్రతి 365 మంది అభ్యర్థులకు ఒకరిగా ఉన్న సక్సెస్ రేటు ఆ తర్వాత ప్రతి 1,215 మంది అభ్యర్థులకు ఒకరికి పడిపోయింది. అంటే.. సివిల్స్ సర్వీస్ పరీక్షల్లో విజయ శాతం 0.1%, వైఫల్య శాతం 99.9%. ఇదంతా ఒక దశాబ్దంలో జరిగింది.

**సుదీర్ఘ ప్రిపరేషన్..**

సివిల్స్ పరీక్షల్లో ప్రయత్నాల పెంపు అభ్యర్థులకు మేలు చేయడానికి బదులుగా వారిని సుదీర్ఘ కాలం పాటు పరీక్షల ప్రిపరేషన్‌కే పరిమితమయ్యేలా చేసింది. 2014కు ముందు చాలామంది 2 లేదా 3వ ప్రయత్నంలోనే యూపీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణులయ్యేవారు. ప్రయత్నాల సంఖ్య పెంచాక ఈ సగటు 3%–%4కు పెరిగింది. సివిల్స్‌లో విజయం సాధించడానికి 93% మంది విద్యార్థులు ఒకుటి కంటే ఎక్కువ ప్రయత్నాలు తీసుకుంటుండటం గమనార్హం.

తొలి ప్రయత్నంలో విజయం సాధించేవారు 7 శాతమే ఉంటున్నారు. అభ్యర్థులు తమ తొలి ప్రయత్నానికి ముందు రెండేళ్ల ప్రిపరేషన్ కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే.. ఈ పరీక్షల కోసం అభ్యర్థులు ఆరేళ్లకు పైగా తమ విలువైన సమయాన్ని కేటాయించాల్సి వస్తోంది. దీంతో సివిల్స్ ప్రతిభ పరీక్షగా కంటే ఓర్పు పరీక్షగా మారిందని చెప్పొచ్చు. అభ్యర్థులు ఎంత ఎక్కువ సమయం, డబ్బు, మానసిక బలాన్ని పెట్టుబడిగా పెట్టగలిగితేనే పరీక్షలో అంతగా అవకాశాలు మెరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

**టాప్ ర్యాంకర్లు సైతం..**

సివిల్స్‌లో టాప్ ర్యాంకర్లు సైతం 3 నుంచి 5 ప్రయత్నాల్లోనే విజయాన్ని అందుకుంటున్నారు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించాలనేది చాలామందికి కలగానే మిగులుతోంది. 2024లో టాపర్‌గా నిలిచిన శక్తి దూబే మొదటి మూడు ప్రయత్నాల్లో ప్రిలిమ్స్‌ను కూడా దాటలేకపోయింది. నాలుగో ప్రయత్నంలో మెయిన్స్ దాటినా ఇంటర్వ్యూలో విఫలమైంది. 5వ ప్రయత్నంలో ఆమె టాపర్‌గా నిలిచి సత్తా చాటింది. ఆమె 2018 నుంచి సివిల్స్‌కు సిద్ధమైతే 2025లో ఐఏఎస్ అధికారిణి అయ్యారు.

అంటే.. శక్తి దూబేకు ఐఏఎస్ అధికారిణి కావడానికి ఏకంగా ఏడేళ్లు పట్టింది. అలాగే 2024లో రెండో ర్యాంకు సాధించిన హర్షిత గోయల్ 3 ప్రయత్నాల్లో, మూడో ర్యాంకు సాధించిన డోంగ్రే అర్చిత్ పరాగ్ 2, నాలుగో ర్యాంకు సాధించిన షా మార్గి చిరాగ్ 5, ఐదో ర్యాంకు సాధించిన ఆకాశ్ గార్గ్ 2, ఆరో ర్యాంకు సాధించిన కోమల్ పునియా 3, ఏడో ర్యాంకు సాధించిన ఆయుషి బన్సాల్ 3, ఎనిమిదో ర్యాంకు సాధించిన రాజ్ కృష్ణ ఝా 5, తొమ్మిదో ర్యాంకు సాధించిన ఆదిత్య విక్రమ్ అగర్వాల్ 5, పదో ర్యాంకు సాధించిన మయాంక్ త్రిపాఠి 3 ప్రయత్నాల్లో విజయం సాధించారు.

అంటే.. టాప్ పది మందిలో 8 మంది సివిల్స్ సాధించడానికి 3%–%5 ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. మొత్తం మీద దాదాపు 93% మంది విజయవంతమైన అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువసార్లు సివిల్స్ కోసం ప్రయత్నించారు. తొలిసారి పరీక్షలకు హాజరైనవారిలో దాదాపు 7% మంది మాత్రమే విజయం సాధిస్తున్నారు.

**పునఃపరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందా?**

ఏమీ నేర్చుకోకుండా పరీక్షకు సిద్ధమవుతున్న వారి ప్రాథమిక సంవత్సరాలను వృథా చేసుకోకుండా ఉండటానికి సివిల్స్ ప్రయత్నాల సంఖ్య, గరిష్ట వయసును పునఃపరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందా? 6వ ప్రయత్నంలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థి మొదటి ప్రయత్నంలోనే ఫెయిలైన అభ్యర్థి కంటే మెరుగైనవాడా? మనం మెరిట్‌ను ఎలా అంచనా వేస్తాం? ప్రయత్నాలు, తీసుకున్న సంవత్సరాల ఆధారంగా విజయానికి వెయిటేజ్ ఇవ్వబడిందా?.. వీటిపైన దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించాలి.

**పరీక్ష విధానం మార్పుతో మలుపు**

యూపీఎస్సీ చరిత్రలో 2013 ఒక ప్రధాన మలుపుగా నిలిచింది. ఆ ఏడాది పరీక్షకు కొన్ని నెలల ముందు యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్ష విధానాన్ని మార్చింది. జనరల్ స్టడీస్ పేపర్లను పెంచి వెయిటేజీలో మార్పులు తెచ్చింది. దీంతో ఏళ్ల తరబడి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఆందోళనలు చేశారు. అదనపు ప్రయత్నాలు, వయోపరిమితి సడలింపు రూపంలో ఉపశమనం కోరుతూ దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేశారు. దాంతో ప్రభుత్వం 2014 నుంచి పరీక్షలకు సన్నద్ధమయ్యేవారికి మరో రెండు అటెంప్ట్స్ అదనంగా అవకాశం కల్పించింది.

# అన్నాడీఎంకే పదవుల నుంచి సెంగోట్టైయ్యాన్ తొలగింపు

సైదాపేట

సెంగోట్టైయ్యన్‌ను అన్నాడీఎంకేలోని పదవుల నుంచి తొలగిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆదేశాలు జారీ చేశారు. అన్నాడీఎంకే నుంచి విడిపోయిన వారిని ఏకం చేయాలని పళనిసామికి సెంగోట్టైయ్యన్ శుక్రవారం 10 రోజులు గడువు విధించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా సెంగోట్టైయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగిస్తూ ఈపీఎస్ శనివారం ప్రకటించారు. అదే సమయంలో సెంగోట్టైయ్యన్ నిర్వహించిన పదవికి కొత్త వ్యక్తిని నియమించారు. అదేవిధంగా ఈరోడ్ సబర్బన్ పశ్చిమ జిల్లా కార్యదర్శిగా వేరొకరిని నియమించే వరకు జిల్లా పార్టీ పనులు గమనించేందుకు ఎమ్మెల్యే ఏకే సెల్వరాజ్‌ను శనివారం నుంచి నియమిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నేతలు ఆయనకు సహకరించాలని ఈపీఎస్ సూచించారు. ఇంకా సెంగోట్టైయ్యన్ మద్దతుదారులను కూడా పదవుల నుంచి తొలగించారు. ఆ ప్రకారం ఈరోడ్ సబర్బన్ పశ్చిమ జిల్లా నంబియూర్ ఉత్తర యూనియన్ పార్టీ కార్యదర్శి సుబ్రమణియన్, నంబియూర్ దక్షిణ యూనియన్ కార్యదర్శి ఈశ్వరమూర్తి, గోబిశెట్టిపాళెయం పశ్చిమ యూనియన్ పార్టీ కార్యదర్శి కురింజినాథన్, అందియూరు ఉత్తర యూనియన్ పార్టీ కార్యదర్శి దేవరాజ్, అత్తాణి మున్సిపాలిటీ పార్టీ కార్యదర్శి రమేష్, ఉప కార్యదర్శి వేలు, ఈరోడ్ మండల సమాచార, సాంకేతిక విభాగ ఉప కార్యదర్శి మోహన్‌కుమార్‌ను కూడా పార్టీ పదవుల నుంచి ఈపీఎస్ తొలగించారు.





**పార్టీ మంచి కోసమే మాట్లాడాను: సెంగోట్టైయ్యన్**

విల్లివాక్కం: పార్టీకి మంచి జరగాలనే తాను మాట్లాడానని, తొలగిస్తారని తెలియదని సెంగోట్టైయ్యన్ పేర్కొన్నారు. విడిపోయిన అన్నాడీఎంకేను కలపాలనుకున్న తన పని కొనసాగుతుందని తెలిపారు. ఆయన శనివారం గోపిచెట్టిపాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. అన్నాడీఎంకే ఘనవిజయం సాధించాలన్న ఉద్దేశంతో కార్యకర్తల మనోభావాలు, ప్రజల ఎదురుచూపు ప్రతిఫలించే విధంగా తాను వ్యాఖ్యానించానని తెలిపారు. అందుకు తన వివరణ కోరకుండా పార్టీ పదవుల నుంచి తొలగించడం అన్యాయమన్నారు. కాళ్లపై పడతామని చెప్పిన వారిని విస్మరించారని, తాను లేని లోటును కాలమే నిర్ణయిస్తుందని చెప్పారు. పార్టీ ప్రయోజనం కోసం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అన్నాడీఎంకే ఐక్యంగా ఉండాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశానని పేర్కొన్నారు. కార్యకర్తల అభిమతం కూడా అదేనన్నారు. సెంగోట్టైయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించడంతో ఆయన మద్దతుదారులు గోపిచెట్టిపాలయానికి భారీగా తరలివస్తున్నారు.

**పళనిసామి చర్యలు నియంతృత్వానికి పరాకాష్ట: ఓపీఎస్**

సైదాపేట: సెంగోట్టైయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించటం ఎడప్పాడి పళనిసామి నియంతృత్వానికి పరాకాష్ట అని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం తెలిపారు. తేనిలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ... అన్నాడీఎంకే రెండు, మూడు వర్గాలుగా విడిపోయి వరుస ఓటములను చవిచూస్తుందని చెప్పారు. ఓటముల నుంచి బయటపడాలంటే అన్నాడీఎంకే వర్గాలు ఏకం కావాలని కార్యకర్తలు, ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. సెంగోట్టైయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి ఈపీఎస్ తొలగించటం సర్వాధికారమని పేర్కొన్నారు. పార్టీ నిబంధనలు అతిక్రమించినవారిపై జయలలిత చర్యలు తీసుకునేవారని, ఐక్యంగా ఉండాలని చెప్పినవారిపై జయలలిత, ఎంజీఆర్‌లు కూడా చర్యలు తీసుకుంది లేదని తెలిపారు. సెంగోట్టైయ్యన్ పట్టుదల విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

**ఈపీఎస్‌వి చిన్న పిల్లల చేష్టలు: శశికళ**

సైదాపేట: సెంగోట్టైయ్యన్‌ను పార్టీ నుంచి తొలగించటం చిన్న పిల్లల చేష్టలని శశికళ తెలిపారు. శనివారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో... అందరూ ఏకం కావాలన్న సెంగోట్టైయ్యన్ ఉద్దేశాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. ఎవరైనా సరే చేసిన తప్పులు దిద్దుకోవాలని, అదే అందరికీ మంచిదన్నారు. డీఎంకేను ఓడించాలన్నదే లక్ష్యంగా ఉండాలని తెలిపారు.

# నాలుగు స్లాబ్‌లు బీజేపీ నిర్ణయం కాదు

న్యూఢిల్లీ

కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన వస్తు సేవల పన్ను సంస్కరణలపై విపక్షాలు దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్‌టీని ప్రవేశపెట్టినప్పుడు నాలుగు స్లాబులు ఉండాలని తీసుకున్న నిర్ణయం బీజేపీదో, అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీదో కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికారతా కమిటీ తీసుకున్న నిర్ణయమని పీటీఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు కూడా రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికారతా కమిటీలో ఉన్నారని, ఆ విషయం విపక్షాలకు తెలియకపోవడం ఏమిటని నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. తాను చెప్పినది తప్పని విపక్ష నాయకులు నిరూపిస్తే తాను క్షమాపణ చెప్పేందుకు కూడా సిద్ధమైనని అన్నారు. 'నాకు ఎలాంటి భేషజాలు (ఇగో) లేవు. నేను క్షమాపణ చెప్పేందుకు కూడా సిద్ధమే. కానీ, వాళ్లు అర్థం లేకుండా మాట్లాడుతున్నారు. విషయంపై మీకు అవగహన లేకపోతే కనీసం మౌనంగానైనా ఉండండి' అని నిర్మలా సీతారామన్ అన్నారు. నాలుగు టాక్స్ స్లాబ్ రేట్లపై కాంగ్రెస్ సహా పలు విపక్షాలు కేంద్రంపై విమర్శలు సాగిస్తూ వచ్చాయి. అయితే గత బుధవారంనాడు నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్‌టీ కౌన్సిల్ రెండు టాక్స్ స్లాబ్ రేట్లకు ఆమోదం తెలిపింది. సెప్టెంబర్ 22 నుంచి ఇది అమల్లోకి రానుంది. గతంలో 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా నాలుగు జీఎస్‌టీ స్లాబ్‌లు ఉండగా, కౌన్సిల్ ఇప్పుడు 12 శాతం, 28 శాతం స్లాబ్‌లు తొలగించింది. కానీ, లగ్జరీ, సిన్ ప్రోడక్ట్‌లకు కొత్తగా 40 శాతం స్లాబ్ తీసుకువచ్చింది.

## 'ఇండియా' కూటమిలో కొత్త భాగస్వాములు



పాట్నా

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలపై విపక్ష 'ఇండియా' కూటమి మధ్య అవగాహన కుదిరింది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ నివాసంలో శనివారంనాడు జరిగిన సమావేశంలో ఈ మేరకు భాగస్వామ్య పక్షాల మధ్య ఒక అవగాహన కుదిరినట్టు పార్టీ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'ఇండియా' కూటమి కింద పశుపతి కుమార్ పరస్ సారథ్యంలోని రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ, జార్ఖండ్ ముక్తి మోర్చా కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి.

రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు, వికాశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ)లతో పాటు ఆర్జేఎల్‌జేపీకి కూడా సీట్లు కేటాయింపు జరుగుతుంది. ఆర్జేడీ తమ కోటా నుంచి జేఎంఎంకు సీట్లు కేటాయిస్తుంది.

అహ్లాదకరమైన వాతావరణంలో సమావేశం జరిగిందని, సీట్ల పంపకాలపై భాగస్వామ్య పార్టీలు ఒక విస్తృత అవగాహనకు వచ్చాయని సమావేశానంతరం బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ రామ్ తెలిపారు. గత ఎన్నికల్లో జరిగినట్టు కాకుండా కాంగ్రెస్, ఇతర పార్టీలు తమకు గట్టి పట్టున్న నియోజకవర్గాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతాయని చెప్పారు. ఈసారి 'ఇండియా' కూటమి కొత్త భాగస్వాములు కూడా చేరడంతో ప్రధాన భాగస్వామ్య పార్టీలు సీట్ల విషయంలో కొంత రాజీపడాల్సి రావచ్చని అన్నారు. ఆర్ఎల్‌డీ, కాంగ్రెస్ మధ్య సీట్లపంపకాల్లో గొడవలు ఉన్నాయన్న ఊహాగానాలను ఆయన కొట్టేశారు. రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' గ్రాండ్ సక్సెస్ అయిందనీ, అంటే దాని అర్థం ఇతర పార్టీలు కాంగ్రెస్‌కు తమ సీట్లు త్యాగం చేయాలని కాదని అన్నారు. కాగా, ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఉన్నత స్థాయిలో మరో సమావేశం జరగవచ్చని, రాబోయే రెండు వారాల్లో సీట్ల పంపకాల ఒప్పందంపై లాంఛన పూర్వకంగా ఒక ప్రకటన చేసే అవకాశాలున్నాయని ఆర్జేడీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

## ట్రంప్ వ్యాఖ్యలను అభినందించిన మోదీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ట్రంప్ భావాలను, ఇరు దేశాల సంబంధాలపై సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ న్యూస్‌ఏజెన్సీ ప్రచురించిన కథనంపై మోదీ తన ఎక్స్ ఖాతా నుంచి స్పందించడం గమనార్హం. తనను గొప్ప ప్రధాని అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందించారు. ట్రంప్ భావాలను, ఇరు దేశాల సంబంధాలపై సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారాయన. అంతకు ముందు.. భారత్, రష్యాలు అమెరికాకు దూరం అవుతున్నట్లు అనిపిస్తోందంటూ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే కొన్నిగంటలకే ఆయన ఆ వ్యాఖ్యలను తోసిపుచ్చుతూ అలాంటిదేం లేదంటూ వ్యాఖ్యానించడం కొసమెరుపు. భారత్‌తో తిరిగి సంబంధాలు మెరుగుపడతాయా? అని రిపోర్టర్ల నుంచి ఎదురైన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. "భారత్, అమెరికా మధ్య ప్రత్యేక బంధం ఉంది.. ఆందోళన ఏమీ లేదు. రెండు దేశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదిస్తాయి. నేను ఎప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటాను. మోదీ గొప్ప ప్రధాని. కానీ ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చలేదు" అన్నారు. ఈ నేపథ్యంలో ఐరాస కీలక సమావేశానికి మోదీ గైర్హాజరు అవుతారనే విషయం తెరపైకి వచ్చింది. దీంతో ట్రంప్ వైఖరికి నిరసనగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రచారం నడుస్తుండగా.. మోదీ తాజా ట్వీట్‌తో ఇరు దేశాధినేతల మధ్య గ్యాప్ ఏర్పడిందన్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడినట్లయ్యింది.

## దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'కు సన్నాహాలు..




బిహార్‌లో మాదిరే.. దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈ నెల 10న రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారుల తో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా 'ఎస్ఐఆర్' సన్నద్ధతపై చర్చించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సీఈవోలతో ఇది మూడో సమావేశం. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరిలో ఈసీ ఈ కసరత్తు ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం. బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో దీన్ని మరింత పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికల అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు ఆరా తీయనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతోపాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా చర్యలు తీసుకోనున్నారు. బంగ్లాదేశ్, మయన్మార్ అక్రమ వలసదారులపై వివిధ రాష్ట్రాల్లో చర్యలు తీసుకుంటున్న వేళ ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించింది. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002–04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి. ఈ క్రమంలోనే తాజాగా దిల్లీ, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల సీఈవోలు చివరిసారి ఎస్ఐఆర్ చేపట్టిన అనంతరం ప్రచురించిన ఓటర్ల జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం శోభయాత్ర లో పాల్గొన్న

**కెఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవిచరణ్**





**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06( ప్రభాత సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టాపన చేసిన గణనాథుడి వద్ద శుక్రవారం రోజు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న కుమారుడు కెఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవిచరణ్ అనంతరం స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు తీసుకొని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని విగ్నేశ్వరుడిని వేడుకున్నారు. గణపతి నిమర్జన శోభాయాత్ర సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ నిర్వహించిన ఉట్ల కార్యక్రమాన్ని వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం సంఘ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం సభ్యులు ,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు... ముఖ్యఅతిథిగా హాజరైన కర్నె రవిచరణ్ ని ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నిమర్జోత్సవాలు సంస్కృతి ,సాంప్రదాయాలనూ ప్రతిబింబించేలా ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం శోభయాత్ర కార్యక్రమంలో భాగంగా మహిళా భక్తులు ఆడే వివిధ దాండియా, కోలాటపు ఆటలను తిలకించి వారిని ఆభినందించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ, యువజన సంఘం, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ,మహిళ భక్తులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల బెస్ట్ టీచర్ గా రాజేశ్వరి

**వివరాలు వెల్లడించిన మండల విద్యా అధికారి, ఎస్సీ ఎస్టీ కమిషన్ స్టేట్ చైర్మన్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (ప్రభాత సూర్య)** :మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాజేశ్వరి ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి మండల విద్య అధికారి అంజా గౌడ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, అక్బర్ పేట్బి భూంపల్లి మండలం, భూంపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజేశ్వరి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 8 సంవత్సరాలలో పాఠశాలలో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 8 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం శోభయాత్ర లో పాల్గొన్న

కెఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవిచరణ్

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06( ప్రభాత సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టాపన చేసిన గణనాథుడి వద్ద శుక్రవారం రోజు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న కుమారుడు కెఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవిచరణ్
అనంతరం స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు తీసుకొని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని విగ్నేశ్వరుడిని వేడుకున్నారు.
గణపతి నిమర్జన శోభాయాత్ర సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ నిర్వహించిన ఉట్ల కార్యక్రమాన్ని వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం సంఘ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం సభ్యులు ,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు... ముఖ్యఅతిథిగా హాజరైన కర్నె రవిచరణ్ ని ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నిమర్జోత్సమహాగణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## శివాయ దేవస్థానంలో లడ్డు వేలం పాట విజయవంతం



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 6** నల్గొండ జిల్లా గట్టుప్పలలోని శివాయ దేవస్థానం వద్ద శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రెడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో బ్రహ్మశ్రీ వెంకటరమణ శర్మ పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. తరువాత నిర్వహించిన లడ్డు వేలం పాటలో రూ.22,000/- కు మోదుగు రాజురెడ్డి (సన్ ఆఫ్ నరసింహారెడ్డి) లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ దేవస్థాన అధ్యక్షులు గంజి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి మోదుగు సత్తిరెడ్డి, శివాలయ కమిటీ డైరెక్టర్లు అల్వాల్ రెడ్డి, మాదగాని వెంకటేష్ గౌడ్, అలాగే రెడ్డి నాయకులు నాగిరెడ్డి, శంకర్ రెడ్డి, రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# 30 లక్షలు పలికిన సాయి నగర్ యూత్ అసోసియేషన్ లడ్డు.





**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో ని సాయి నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణనాథునికి వద్ద లడ్డూ వేలం పాటలో రూ.30 లక్షలకు కైవసం చేసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త మణికుమారి.. అయితే గత నాలుగు సంవత్సరాలుగా మణి కుమారి లడ్డూను దక్కించుకోవడం విశేషం అనంతరం కలశం వేల పాటలో రూ.3.25 లక్షలకు స్థానిక వ్యాపార వేత్త సత్యం యాదవ్ దక్కించుకున్నాడు.

## ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 06 (ప్రభాత సూర్య) :** విఘ్నేశ్వరుడి చల్లని చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ బ్లాకు ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని (ఎన్.టీ.అర్ నగర్) మహా బలి టీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, డివిజన్ ఓబీసీ చైర్మన్ నరేష్, డివిజన్ ఉపాధ్యక్షుడు మాదారిశ్రీనివాస్, మణికంఠ, ఉదయ్ కుమార్, శ్రీకాంత్, వినోద్, హరి కృష్ణ, కార్తిక్, కన్నయ్య, భారత్ తదితరులు పాల్గొన్నారు.వాలు సంస్కృతి ,సాంప్రదాయాలనూ ప్రతిబింబించేలా ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం శోభయాత్ర కార్యక్రమంలో భాగంగా మహిళా భక్తులు ఆడే వివిధ దాండియా, కోలాటపు ఆటలను తిలకించి వారిని ఆభినందించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ, యువజన సంఘం,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ,మహిళ భక్తులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్‌గా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి**

**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం :** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ శోభాయాత్రలో పాల్గొన్న

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో హనుమాన్ యూత్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శోభయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ శోభాయాత్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి శోభయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ యాదవ్, వీరమల్ల శీను గౌడ్, దూసరి వెంకటేష్ గౌడ్, హనుమాన్ యూత్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చింతల గణేష్, పల్లె ఆనంద్ గౌడ్, మారగోని శంకర్ గౌడ్, బద్దుల మురళి యాదవ్, పందుల యాదగిరి గౌడ్, ఆవుల రాజు యాదవ్, పందుల కార్తీక్ గౌడ్, బత్తుల శివశంకర్ యాదవ్, రాసాల మధు సాగర్, వీరమళ్ల కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# గడియగౌరారంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదానం





**చింతపల్లి, ప్రభాత సూర్య :** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పివిఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త వరికుప్పల మమత వెంకట్రాములు అన్నదాన వితరణకు సహకారం అందించారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాధుని సేవలో భాగమయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు బజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంలో చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల మారుతి శివ, ఉజ్జిని విద్యాసాగర్ రావు, మాజీ ఎంపిటిసి జక్కుల వెంకటయ్య, తంగెళ్ల శ్రీనివాసులు, అదిరాల కృష్ణయ్య, ఉజ్జిని అంజన్ రావు, ఎస్.కే. జానీతో పాటు అనేక మంది గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవోపేతం చేశారు.

# యూరియా కొరతను నివారించి తక్షణం రైతులకు సరిపడా యూరియాను అందించాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

**భువనగిరి, సెప్టెంబర్ 06( ప్రభాత సూర్య)** యూరియా కొరతను నివారించి తక్షణమే రైతులకు సరిపడు యూరియాను అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. శనివారం భువనగిరి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆఫీసు ముందు రైతులకు సరిపడును అందించాలని ధర్నా నిర్వహించిన అనంతరం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి కి మెమోరండం ఇచ్చినారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు వానాకాలపు పంటకు ముందే వివిధ రకాల ఎరువులు అవసరాన్ని బట్టి తెప్పించుకొని ఎందుకు నిలువ చేసుకోలేదని ప్రశ్నించారు. భువనగిరి మండలం, పట్టణంలో 28 వేల పైగా ఎకరాల భూమిలో 21 వేల ఎకరాల భూమిలో వరి, మిగతా 8 ఎకరాలలో పత్తి, కంది తోపాటు ఇతర పంటలకు సాగు చేసినారని ఈ సాగు చేసిన పంటలకు 2000 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటికీ 1400 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని మిగతా యూరియా ఎప్పుడొస్తదో రైతుల బాధలు ఎప్పుడు తీరుతాయో అని అన్నారు. కేంద్రప్రభుత్వం నుండి యూరియా రాష్ట్రానికి తీసుకురావడంలో బిజెపి మంత్రులు, ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేటు డీలర్లకు ఎట్లా అందిస్తున్నారని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. ప్రైవేటు డీలర్లు ఒక్కొక్క యూరియా బస్తా పైన రెండు లేదా మూడు వందల రూపాయలకు పైగా అదనంగా తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని, అధిక డబ్బులు తీసుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోని, వారి లైసెన్సులు రద్దు చేయాలని, రైతులకు సరిపడు యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ




కృష్ణ, బోలగాని జయరాములు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య, కొండ అశోక్, కమిటీ సభ్యులు పర్వతి బాలకృష్ణ, వల్దాస్ అంజయ్య, బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు, నాయకులు కొత్త లక్ష్మయ్య, వల్దాసు వెంకటేష్, గాదె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెంలో గణేశుని శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు







**మర్రిగూడ ప్రభాతసూర్య 6** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామంలో గణేశుని శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వినాయక కమిటీ క్లబ్ ఆధ్వర్యంలో, పెద్దమ్మ ఉత్సవ కమిటీ సమన్వయంతో గ్రామ వీధులన్నీ ఉత్సాహ భరిత వాతావరణంలో మార్మోగాయి. శోభాయాత్రలో మహిళలు, యువకులు కోలాట ప్రదర్శనలు చేస్తూ ఆటపాటలతో అలరించారు. భక్తులు భజన కీర్తనలు పాడగా, యువత డ్యాన్స్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కోలాటం, నృత్యాలు, భజనలు కలిసి ఊరంతా ఉత్సవ వాతావరణంగా మారింది. గ్రామ ప్రజలు వందలాదిగా తరలివచ్చి గణేశుని శోభాయాత్రను వీక్షించారు. ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి గీతాలతో ఈ వేడుక మరింత వైభవంగా సాగింది. శివన్నగూడెం మహిళలంతా ఒక్కదాన గుమ్మ గుడి బతుకమ్మ పాటలతో అందరినీ ఆకట్టుకున్నారు కులమత బేధాలు లేకుండా గుమ్మ గుడి గణేష్ ని శోభయాత్రను నిర్వహించారు ఈ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు.

# ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిన కూడా భోజనంలో నాణ్యత పెరగడం లేదు

మర్రిగూడ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల హాస్టల్ తనిఖీ

వండిన ఆహారం, రోజువారి మెనూ పరిశీలన

ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీలు

1 కోటి 25 లక్షల సొంత ఖర్చుతో కస్తూరిబా పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు బాత్రూమ్స్ లెట్ రూమ్స్ ను పరిశీలన

ఆట స్థలం కాంపౌండ్ వాల్, మురుగునీటి ట్యాంక్ నిర్మాణాలపై పలు సూచనలు

కస్తూరిబా బాలికల పాఠశాల కాంపౌండ్ వాల్ లోపల ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని ఏఈ కి ఫోన్ లో ఆదేశించిన...

......కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**మర్రిగూడ, సెప్టెంబర్ 06( ప్రభాత సూర్య):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. విద్యార్థినుల డార్మెటరీ హోల్, డైనింగ్ హాల్, వంటగది, బాత్రూంలు, లెట్ రూమ్ లు పరిశీలించి నాన్యమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.... ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు పెట్టె భోజనంలో నాణ్యత ఉండడం లేదని అన్నారు... అనంతరం మోడల్ పాఠశాలను పరిశీలించారు తరగతిగదులు ఆటస్థలం పరిశీలించి మోడల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీ ఉంటుందని, వారందరూ వచ్చి మోడల్ పాఠశాలలో ఏ ఏ సమస్యలు ఉన్నాయని విషయాలకు సంబంధించి పరిశీలన చేసి పరిష్కరిస్తారని తెలిపారు అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు చేరుకొని 1 కోటి 25 లక్షల తన సొంత ఖర్చుతో నిర్మిస్తున్న తొమ్మిది నూతన తరగతి గదులను, 30కి పైగా బాత్రూంలు లెట్ రూమ్ లను, మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు... కస్తూరిబా పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలను తీగలను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను ఫోన్లో ఆదేశించారు... కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు ఆడుకోవడానికి నూతన ఆటస్థలం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.. మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను సర్వే చేయించి ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ఆదేశించారు... ఆట స్థలాన్ని ప్రభుత్వ భూమి ఎంతవరకు ఉంటే అంతవరకు విస్తరించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తోపాటు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# తెలుగు రాష్ట్రాల్లో రజక స్త్రీలకు రక్షణ కరువైంది సర్దార్ గోపి రజక

శ్రీకాకులం కొత్తవలస ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం ? వెంకటయ్య

రజక వృత్తిదారులకు జీవిత భీమా కల్పించాలి ? అశోక్

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 06( ప్రభాత సూర్య):** ప్రజాసంక్షేమ ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన వారు కోటి మహిళా కళాశాల పేరు మార్చి వీరనారి చాకలి ఐలమ్మ కోటి మహిళా విశ్వవిద్యాలయం అని ప్రకటించి తన చిత్తశుద్ధిని చాటుకున్నారని గోపి రజక అన్నారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు వెంకటప్ప అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రజక వృత్తి చేస్తున్న మహిళలకు భద్రత లేకపోగా వారిపై హత్యలు అత్యాచారాలు చేస్తున్న సంఘటనలు అడపాదడపా రాష్ట్రంలో చూస్తున్నాం అంతే కాకుండా అగ్రకులాల వారి ఇంట్లో ఉతకడానికి వెళ్ళినప్పుడు కొన్ని సందర్భాల్లో దొంగతన ఆరోపణ కేసులు కూడా పెడుతున్నారు కాబట్టి వృత్తి చేస్తున్న మహిళలకు భద్రత కల్పించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కొత్తవలసలో రజక మహిళను హత్య చేయడమే కాక మొత్తం కుటుంబాన్ని తీవ్రంగా కొట్టడం జరిగింది పోలీసులు నిందితులపై కేసులు నమోదు చేయకుండా కాలయాపన చేయడం దేనికి సంకేతం



సమాజంలో సేవా చేసే మాకు రక్షణ లేకపోవడం చాలా విడ్డురంగ ఉందన్నారు.వృత్తికి తగ్గ ఫలితం రావడం లేదు కాబట్టి మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు . జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ మాట్లాడుతూ కులవృత్తి చేస్తున్న ఇంటి యజమాని చనిపోతే జీవిత భీమా కింద 10 లక్షల రూ.లు కుటుంబానికి ఇవ్వాలని కోరారు. రజక మహిళలు చైతన్యం కావాలని పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీమప్ప,హన్మంతు, మహిపాల్, శ్యామప్ప , విఠల్, కిష్టప్ప, బసప్ప సాయిలు, నర్సిములు, ఆనందమ్మ ,మణమ్మ, రుక్కమ్మ, కాసమ్మ సుందరమ్మ, చంద్రమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## ట్రినిటీ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...!



**చౌటుప్పల్.సెప్టెంబర్06. ప్రబాత సూర్య:** చౌటుప్పల్ మండల కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, నాయకులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు గురువులై తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల లు మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్వపరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమం ఉపకరిస్తాయన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలను కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా తమ అనుభవాన్ని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన పబ్బు రాజు గౌడ్



**చౌటుప్పల్.సెప్టెంబర్ 6. ప్రబాత సూర్య :** చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు పూజా కార్యక్రమంలో విగ్రహ దాత మల్కాజ్గిరి బాబు, సంఘం సీనియర్ సభ్యులు పబ్బురాజ్ గౌడ్, బుర్ర ముత్యాల గౌడ్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దేప శ్యాం సుందర్ లు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సంఘం సీనియర్ సభ్యులు బుర్ర ముత్యాల గౌడ్ చే అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాగ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజ్ గౌడ్ వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, ఉపాధ్యక్షులు రాచర్ల ఈశ్వర్, కార్యవర్గ సభ్యుడు కంచర్ల మధుసూదన్ రెడ్డి, సీనియర్ సభ్యులు అత్తాపురం భూపాల్ రెడ్డి, మేకల ప్రభాకర్ రెడ్డి, మునుకుంట్ల నరసింహ గౌడ్,ఈడుదల ఐలయ్య, పబ్బు శ్రీనివాస్ గౌడ్, కలగోని జంగయ్య గౌడ్, దేవర బోయిన దామోదర్, బొంతల రఘుపతి, ఈడుదల మస్తాన్, మొగిలి మహేందర్ రెడ్డి, ఈడుదల సురేష్, వెంకట్ చారి, నెల్లికంటి హరిప్రసాద్, వినయ్ గౌడ్, మురళి యాదవ్, బుర్ర శివకుమార్, దౌడీ లింగస్వామి, గుండ్ల లింగస్వామి, బుర్ర విజయ్, చందుపట్ల సాయి, శివకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 148 వ అన్నదాన కార్యక్రమం



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద (భోజన) కార్యక్రమం శనివారం తో 148 వ వారం పూర్తి అయింది. శనివారం చేపట్టిన 148 అన్న దాన కార్యక్రమంలో సుమారు 1800 మంది పాల్గొన్నట్లు హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఫౌండేషన్ సభ్యులు తగిన ఏర్పాట్లు చేపట్టారు.అన్న దాన కార్యక్రమంలో భాగంగా 2 వేల మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండ భోజనం అందుకోవడం జరిగిందని అన్నారు. ఉచిత భోజనం అందజే యడం పట్ల కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నరని, కోంతమంది కూలిలు మాట్లాడుతు తాము రోజంతా కష్టపడితేగాని పూట గడవదని కానీ ప్రతి వారం కొండ విజయ్ కుమార్ సారు భోజనం అందజేయడం గోప్ప ఉరట అని, భావోద్వేగంతో చెప్పరు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాలలో హెూప్ పౌండేషన్ ఒక ఆశ ను నింపిందని అన్నారు.

## గీత కార్మికుడి ప్రాణాలు కాపాడిన తోటి గీత కార్మికులు




**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో గీత కార్మికుడు పెద్ద చంద్రయ్య గౌడ్ (55) రోజువారీగా తాడిచెట్టు ఎక్కి వృత్తిరీత్యా కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాస్తూ జారీ కిందపడిపోతుండగా అక్కడే ఉన్న ఐదుగురు గీత కార్మికులు సాహసం చేసి ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ అతనిని కాపాడి ప్రాణం పోశారు.కుటుంబ సభ్యులు స్థానికులు వారి సాహసాన్ని మెచ్చుకొని సలాం గౌడన్న అంటూ ప్రశంసలు కురిపించారు.

## ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం 1,77,000 /-రూపాయలు..

మాదాపూర్ వార్త మిర్రర్ :

ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ హోర్జిన్ భాస్తి లో నిఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను గుంజే పల్లి మునెందర్ 1,77,000/- ల కు ఈరన్ కృష్ణ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# వర్షాలకు గుంతలు పడి ప్రమాదకరంగా మారిన వాటిని గుర్తించి తక్షణమే పనులు మొదలుపెట్టాలి

వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్ చేయాలి ఆగిపోయిన రోడ్ల ను తిరిగి ప్రారంభించాలి

నియోజకవర్గం లోని ప్రతి రోడ్డు మోటరబుల్ కండీషన్ ఉండాలి

1000 కోట్ల వ్యయంతో నియోజకవర్గం లో నిర్మాణ దశలో, మంజూరి దశలో ఆర్ అండ్ బి రోడ్లు

500 కోట్ల వ్యయంతో నిర్మాణ దశ లో,మంజూరు దశలో పంచాయతీ రాజ్ రోడ్లు

1500 కోట్లతో వివిధ దశల్లో నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధి పనులు, మరో 1500 కోట్లతో రోడ్ నెట్ వర్క్ పనులు పూర్తయ్యేలా భవిషత్తు ప్రణాళికలు

ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్ల పై సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**మునుగోడు, సెప్టెంబర్ 06( ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన రోడ్లని వెంటనే రిపేరు చేయాలని, గుంతల మయంగా మారి ప్రమాదకరంగా మారిన రోడ్లను గుర్తించి త్వరితగతిన వాటిని పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో యాదాద్రి నల్గొండ జిల్లాల ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు... రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి నియోజకవర్గంలో ఇప్పటికే 700 కోట్ల రూపాయలతో 221 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మరో 343 కోట్ల వ్యయంతో 120 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు దశలో హెచ్ఏఎం రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోసల్స్ పంపించామని తెలిపారు... పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఇప్పటికే 254 కోట్ల వ్యయంతో 75 రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, మరొక 262 కోట్ల వ్యయంతో 58 రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ కలుపుకొని 1500 కోట్ల రూపాయలతో వివిధ దశల్లో రోడ్ల అభివృద్ధి కి పనులు జరుగుతున్నాయన్నారు.. రాబోయే కాలంలో మరో 1500 కోట్ల రూపాయలు రోడ్లకు నిధులు తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వీటితో మునుగోడు నియోజకవర్గంలోని రోడ్డు నెట్వర్క్ రూపురేఖలన్నీ మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి నల్గొండ జిల్లాల అధికారులు, ఏడు మండలాలకు చెందిన ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు....

# శ్రీ గణేష్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..






మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లో ని శ్రీ గణేష్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాథుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను గుంజే పల్లి మునెందర్ 30000/- ల కు దక్కించుకున్నారు. రెండవ లడ్డూ సోమవార్పు నాగరాజు 40,000/-ల కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# ప్రధమ పూజలు అందుకునే గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలి

పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (ప్రభాత సూర్య) :** ప్రధమ పూజలు అందుకునే గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 20, 16సి వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి జగద్గిరిగుట్ట సీఐ నరసింహ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ ని, శ్రీధర్ రెడ్డినీ ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు .ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చాలా వరకు నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందరూ ఆ స్వామి వారిని భక్తిభావనతో ప్రశాంత వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు పది మందికి సహాయపడే విధంగా అలవర్చుకోవాలని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి,మాయ రాజయ్యగంగుల రాజి రెడ్డి,పర్వతాలు యాదవ్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనర్శయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, మల్లేశ్ యాదవ్,డాకురి అక్కిరెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, శరత్ రెడ్డిసాయి,బి వి కే శ్రీకాంత్, దొడ్ల సాయిరెడ్డి, సంతోష్, సుభోద్, అవినాష్, జగన్ మోహన్ రెడ్డి, అశోక్, పవన్, వెంకట్ రెడ్డి,క్రాంతి, నవీన్ రెడ్డి,శివ, రంగా రెడ్డి,హరీష్, సాయిబాబ, సత్యప్రసాద్, స్కైలాబ్, ఉదయ్, ప్రశాంత్, రాజేంద్ర, వంశీ, వివేక్, నవీన్, భరత్, సింహ, రమణ్, షణ్ముఖ చారి రామ్ సింగ్, నిమై, సాయినాథ్, లక్ష్మమ్మ యాదవ్, కవిత, సంధ్య, భూ లక్ష్మీ నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్

200 మంది మహిళలచే ఘనంగా కుంకుమార్చన

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మహిళలుచే కుంకుమార్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రోజా దేవి రంగారావు ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి 200 మహిళలకు శాలువలతో సన్మాన కార్యక్రమము నిర్వహించారు. కనివిని ఎరుగని రీతిలో మహిళలకు, కాలనీవాసులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ రావు, శ్రీధర్ రావు, చంగల్ రెడ్డి, శ్రీనివాసరావు, జలంధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుభాషిని, మంజుల, అన్నపూర్ణ, లక్ష్మి, శ్రీవాణి, కరుణ లత, ప్రతిరోజు ఎంతో ఓపికగా స్వామి వారికి సేవలు చేశారని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. అనంతరం కాలనీ భక్తులు యూత్ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులకు పూజారి కిరణ్ పంతులు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నవరాత్రుల్లో పాల్గొన్న కాలనీవాసులకు ప్రజానీకానికి భక్తులకు జె పురంధర్ రెడ్డి అధ్యక్షులు పేరుపేరునా చేతులెత్తి నమస్కారాలు తెలియజేశారు.



## ఇందిరా నగర్ కాలనీలో గణేశుని శోభాయాత్ర



**మర్రిగూడ ప్రభాతసూర్య 6**నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడెం ఇందిరానగర్ కాలనీలో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. లడ్డు వేలం వేయకుండా భక్తులకు పంచిపెట్టి భక్తి మార్గాన్ని చూపుతూ వినూత్నంగా వేడుకలు జరిపారు. శోభాయాత్రలో భక్తులు గణనాథుడిని రంగురంగుల వేషధారణలతో, ఆటపాటలతో, నృత్యాలతో ఊరేగిస్తూ వాడవాడల్లా తీసుకువెళ్లారు. మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని భజనలతో, కోలాటాలతో వేడుకలను మరింత వైభవోపేతం చేశారు. ఈ శోభాయాత్రలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొని వినాయకుని ఆశీస్సులు పొందారు.

## మూడు లక్షల రూపాయలకు లడ్డును కైవాసం చేసుకున్న మల్కారం విజయ్ కుమార్....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నీ నానక్రమ్ గూడ కాలనీ లో ని శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవాలయం కమిటీ, సింగ దాసరి కుటుంబీకుల ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడు నవరాత్రుల సందర్భంగా గణపతి లడ్డు వేలంపాట నిర్వహించారు . ఈ లడ్డు వేలం పాటలో మల్కారం విజయ్ కుమార్ 3,00,000/- మూడు లక్షల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణేష్ లడ్డూ వేలం పాటలో గెలుచుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ విగ్నేశ్వరుడు తమ భక్తులను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ ఉంటారని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఆ ఈశ్వర తనయుడు కు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించి ప్రతిసారి కంటే ఈ సంవత్సరం ఇంకా మెరుగైన ఉత్సవాలు చేశారని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆ విగ్నేశ్వరుడు అందరినీ చల్లగా చూస్తున్నాడని ఈ సంవత్సరం కంటే మెరుగ్గా వచ్చే సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు.

## గణపతి లడ్డు దక్కించుకున్న పర్నె శివారెడ్డి రజిత దంపతులు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 06. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజీగూడెం లో హనుమాన్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీచే వినాయక లడ్డు వేలం పాట నిర్వహించగా చౌటుప్పల్ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పర్నే శివారెడ్డి రజిత దంపతులు వినాయకుడి లడ్డును వేలంపాటలో రెండు లక్షల ఒక రూపాయిలకు దక్కించుకున్నారు .పండ్లు గంగాదేవి వెంకటేశ్, అశ్వినీ దంపతులు 41,000 వేల రూపాయలకు గెలుచుకున్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**చౌటుప్పల్.సెప్టెంబర్ 6 ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండల కేంద్రం పెద్ద కొండూరు గ్రామంలో శనివారం గణేష్ నిమజ్జనం కోసం చేసిన ఏర్పాట్లను చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి పరిశీలించారు. శనివారం భారీగా గణేష్ నిమజ్జనానికి గణపతి విగ్రహాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందువల్ల భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు, మున్సిపల్, గ్రామాధికారుల సహాయంతో అన్ని సహాయ చర్యలు చేపట్టామన్నారు.

## శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమర్జనం

90 వేలకు లడ్డును కైవసం చేసుకున్న గడ్డం అరవింద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 06 (ప్రభాత సూర్య) :**గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పద్మనగర్ ఫేస్- 2 లో రోడ్ నెంబర్ 18 లో శివసేనయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి వేడుకల్లో విశేష పూజలు అందుకున్న శివసేన యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డు వేలం పాటలో గడ్డం అరవింద్ రూ.90 వేలకు పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం లడ్డును కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం యూత్ అసోసియేషన్ సభ్యులు గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గణనాధుని యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని తెలిపారు. గణేష్ నిమర్జనానికి సహకరించిన యూత్ సభ్యులందరికీ మరియు మహిళలకు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో బ్యాండ్ మేళాల తో ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బ్రిజేష్ కుమార్ మిశ్రా, వెంకటేష్, మహి పటేల్, విశ్వ, సాత్విక్, సతీష్ ,శ్రీశాంత్, శశి, తరుణ్, నిర్వాన్, శేషు,వరుణ్,శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# బిజినెస్

## టాటా కార్లపై రూ. 1.55 లక్షల వరకు తగ్గింపు



తాజాగా ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 రేట్ల తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేస్తూ ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ శుక్రవారం తన వాహనాలపై భారీ తగ్గింపు వివరాలను ప్రకటించింది. ప్యాసింజర్ వాహనాల ధరలను రూ. 75,000 నుంచి రూ. 1.55 లక్షల వరకు తగ్గించినట్టు తెలిపింది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. కంపెనీ అధికారిక వివరాల ప్రకారం, టాటా చిన్న కార్లలో టియాగో మోడల్‌పై రూ. 75 వేలు, టిగోర్‌పై రూ. 80 వేలు, ఆల్ట్రోజ్‌పై రూ. 1.10 లక్షలు తగ్గించింది. కాంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పంచ్ కారుపై రూ. 85 వేలు, నెక్సాన్‌పై రూ. 1.55 లక్షలు తగ్గించింది. మిడ్-సైజ్ ఎస్‌యూవీలలో కర్వ్‌పై రూ. 65 వేలు, ప్రీమియం ఎస్‌యూవీ విభాగంలో హారియర్‌పై రూ. 1.40 లక్షలు, సఫారీపై రూ. 1.45 లక్షలు తగ్గించింది. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను పూర్తిగా వినియోగదారులకు బదిలీ చేస్తామని టాటా మోటార్స్ ప్యాసింజర్ విభాగం ఎండీ శైలేష్ చంద్ర వెల్లడించారు.

## భారత్‌లో యాపిల్ రికార్డు స్థాయి అమ్మకాలు



దేశంలో టెక్ దిగ్గజం యాపిల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 9 బిలియన్ డాలర్ల(రూ. 79.44 వేల కోట్ల)కు చేరుకున్నాయి. మొత్తం అమ్మకాల్లో కంపెనీ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐఫోన్ ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి.దీని తర్వాత మ్యాక్‌బుక్ కంప్యూటర్‌లకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. ముఖ్యంగా దేశీయ మార్కెట్లో తన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కంపెనీ రిటైల్ స్టోర్ల సంఖ్యను వేగంగా పెంచుతోంది. ఇదే సమయంలో స్థానిక ఉత్పత్తిని పెంచడం, విడిభాగాల విషయంలోనూ స్థానికంగా సోర్సింగ్ చేస్తుండటంతో డిమాండ్‌కు తగిన స్థాయిలో మార్కెట్లో ఐఫోన్‌ల లభ్యత అమ్మకాలు గణనీయంగా పెరిగేందుకు దోహదపడ్డాయి. యాపిల్ తయారీకి సంబంధించి భారత్‌కు కీలక కేంద్రంగా ఎంచుకుంటోంది. ప్రస్తుతం ప్రతి ఐదు ఐఫోన్‌లలో ఒకటి భారత్‌లోనే తయారవుతోంది. కంపెనీ చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి, మనదేశంలోనే ఐదు ప్లాంట్లలో ఉత్పత్తిని విస్తరించింది. ఈ పరిణామాలే యాపిల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగేందుకు మద్దతిచ్చాయి. రిటైల్ స్టోర్ల సంఖ్యను పెంచుతూనే, స్థానిక డిమాండ్ ఆధారంగా కంపెనీ భారత మార్కెట్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్?

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కొన్నేళ్లలో మరో ఘనత సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల సంస్థ టెస్లా అనుకున్న లక్ష్యాలకు చేరుకుంటే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద సంస్థ సీఈవోగా ఆయనకు భారీ మొత్తం సమకూరనుంది. దీంతో ఆయన సంపద భారీగా పెరగనుంది. దీంతో ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ ఇప్పటికే తొలి స్థానంలో ఉన్నారు. ఎలోన్ మస్క్ కు టెస్లా భారీ ఆఫర్ ఇచ్చింది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, అమెరికన్ కంపెనీ టెస్లా తదుపరి జజూా గా కొనసాగడానికి, కంపెనీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి ఎలోన్ మస్క్ కు ఇచ్చిన జీతం ఆఫర్ విలువ 1 ట్రిలియన్ డాలర్లు (సుమారు రూ.83,00,000 కోట్లు) అని చెబుతారు. ఇప్పటివరకు చరిత్రలో ఇదే అతిపెద్ద జజూా జీతం ప్యాకేజీ అవుతుందట. ఈ ఆఫర్ 10 సంవత్సరాలకు అందించింది. కానీ ఈ భారీ మొత్తాన్ని మస్క్‌కు ఒకేసారి ఇవ్వరు. దీని కోసం అతను టెస్లా



అనేక రంగాలలో గొప్ప విజయాన్ని సాధించేలా చేయాలి. ముఖ్యంగా కంపెనీ కొత్త "రోబోటాక్సీ" వ్యాపారాన్ని వేగంగా విస్తరించాలి. కంపెనీ మార్కెట్ విలువను నేటి దాదాపు 1 ట్రిలియన్ డాలర్ల నుండి కనీసం 8.5 ట్రిలియన్ డాలర్లకు పెంచాలి. ఈ ప్రణాళిక ప్రకారం, మస్క్ అన్ని లక్ష్యాలను సాధిస్తే అతను మిలియన్ల కొద్దీ టెస్లా షేర్లను పొందుతాడు. దీని వలన కంపెనీలో అతని వాటా 25% కి పెరుగుతుంది. భవిష్యత్తులో కంపెనీ దిశపై బలమైన నియంత్రణను కొనసాగించగలగడానికి టెస్లాలో తనకు అలాంటి వాటా కావాలని ఎలోన్ మస్క్ ఇప్పటికే బహిరంగంగా ప్రకటించాడు. ఈ జీతం ఆఫర్‌ను అతని 2018 ప్యాకేజీతో పోల్చి చూస్తే అది దాదాపు ఌ50 బిలియన్లు (సుమారు 4 లక్షల కోట్లు). దీనిని ఇటీవల కోర్టు తిరస్కరించింది. కానీ టెస్లా బోర్డు ఇప్పుడు మస్క్‌ను కొత్త, మరింత ప్రభావవంతమైన మార్గాల్లో కంపెనీకి అనుబంధంగా ఉంచడానికి ప్రయత్నిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ ప్రతిపాదనలో మస్క్ కంపెనీ భవిష్యత్ జజూా ని ప్లాన్ చేయడంలో చురుకైన పాత్ర పోషించాల్సిన షరతు కూడా ఉంది. ఈ ప్యాకేజీలో చివరి భాగాన్ని పొందడానికి అంటే మస్క్ డబ్బు సంపాదించడానికి మాత్రమే కాకుండా కంపెనీ తదుపరి తరాన్ని సిద్ధం చేయడానికి కూడా దోహదపడాలి.

# బెంజ్‌కు, హవాయి చెప్పులకు ఒకే పన్ను కుదరదు

ఇటీవల ప్రకటించిన కొత్త జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో 'ఒకే దేశం-ఒకే రేటు' అంశంపై మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ వైధ్యమైనదని, అందరికీ ఒకే పన్ను రేటు అసాధ్యమని స్పష్టం చేశారు. సామాన్యులపై పన్నుల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో జీఎస్టీ వ్యవస్థలో తాజా సవరణలు తెచ్చినట్టు చెప్పారు. వన్ నేషన్-వన్ ట్యాక్స్ మంచి ఆలోచన అయినప్పటికీ, ఆచరణలో వీలుపడదు. దేశంలోని పౌరులందరూ ఒకే స్థాయిలో అభివృద్ధి కానప్పుడు ఒకే పన్ను విధానం అమలు చేయడం అన్యాయం అవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకటే పన్ను విధించడం సాధ్యమేనా? మనదేశ వైవిధ్యానికి అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులు కట్టగలవు, మిగిలిన రంగాలకు అధిక పన్నులు భారంగా మారుతాయి. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలిగితేనే ఒకే పన్ను విధానం సాధ్యపడుతుందని ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. అయితే, నిర్మలా సీతారామన్ ఈ ఆలోచనను పూర్తిగా తోసిపుచ్చలేదు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సమంగా మారితే, అందరి ఆదాయాలు పెరిగినప్పుడు ఏకరీతి జీఎస్టీ రేటు ఆచరణలోకి రావొచ్చని అన్నారు. బహుశా మనదేశం పూర్తిగా అభివృద్ధి చెందినప్పుడు, అది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.



ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలను నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. గతంలో జీఎస్టీ వ్యవస్థను గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని హేళన చేశారు. వారే ఇప్పుడు పన్ను సంస్కరణల క్రెడిట్ కోరుకుంటున్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల రాష్ట్రాలకే కాదు కేంద్రానికి కూడా కొంత ఆదాయ నష్టం ఉంటుంది. తమ ప్రభుత్వం పౌరుల అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆ తర్వాతే ఆదాయమని అన్నారు. ఈ క్రమంలో జీఎస్టీ 3.0 సంస్కరణలు కూడా ఉంటాయని నిర్మలా సీతారామన్ సంకేతమిచ్చారు. 2017లో జీఎస్టీ 1.0 దేశవ్యాప్తంగా ఒకే దేశం-ఒకే పన్ను నినాదంతో వచ్చింది, తాజాగా జీఎస్టీ 2.0 పన్ను రేట్లను సరళతరం చేసే లక్ష్యంతో తెచ్చాం. భవిష్యత్తులో జీఎస్టీ 3.0 కూడా ఉండొచ్చని అన్నారు. జీఎస్టీ 3.0లో జీఎస్టీ 2.0లో సాధించిన సరళమైన పన్ను నిర్వహణను కొనసాగిస్తూనే, దాన్ని మరింత మెరుగుపరిచేలా చేస్తామని తెలిపారు. మరో మాటలో చెప్పాలంటే.. జీఎస్టీ 3.0 స్థిరమైన, న్యాయబద్ధమైన, మరింత సులభమైన పన్ను వ్యవస్థ ఉండేలా చూస్తామన్నారు. గందరగోళం లేకుండా, చిన్న వ్యాపారులపై భారం పడకుండా పన్నులను సరళంగా ఉంచడమే దీని లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఆల్ టైమ్ భారత టీ20 జట్టు.. సెహ్వాగ్, గౌతీకి నో ఛాన్స్! కెప్టెన్ ఎవరంటే?

భారత మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ కార్తీక్ ఆల్‌టైమ్ ఇండియా టీ20 ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకున్నాడు. ఈ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, ఎంఎస్ ధోని, యువరాజ్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాల వంటి స్టార్ క్రికెటర్లకు కార్తీక్ చోటు ఇచ్చాడు. అదేవిధంగా యువ ఆటగాడు అభిషేక్ శర్మకు ఛాన్స్ ఇచ్చాడు. ఈ జట్టు కెప్టెన్‌గా ధోనిని డికే ఎంపిక చేశాడు. కార్తీక్ ఇటీవలే క్రిక్‌బజ్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ సందర్భంగా టీమిండియా ఆల్‌టైమ్ టీ20 ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకోమని హోస్ట్ అడిగాడు. "అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో గత రెండేళ్లగా దుమ్ములేపుతున్న ఆటగాడితో నా ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రారంభిస్తాను. అతడు యువ బ్యాటర్ అభిషేక్ శర్మ. అభిషేక్‌కు అద్భుతమైన టాలెంట్ ఉంది. భవిష్యత్తులో అతడు సూపర్ స్టార్ అవుతాడు. టీ20 ఫార్మాట్‌కు అతడి సరిగ్గా సరిపోతాడు. అభి బంతితో కూడా



రాణించగలడు. నా జట్టులో అభిషేక్‌తో పాటు రోహిత్ శర్మను ఓపెనర్లగా ఎంచుకుంటాను. మూడు, నాలుగు స్థానాల్లో కోహ్లి, సూర్యకు ఛాన్స్ ఇవ్వాలనకుంటున్నాను. ఐదో స్థానంలో యువరాజ్ సింగ్.. ఆల్‌రౌండర్లగా హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌కు చోటు ఇస్తాను. వికెట్ కీపర్‌గా ధోనిని ఫిక్స్ చేస్తాను. అంతేకాకుండా నా ఆల్‌టైమ్ జట్టుకు ధోనినే కెప్టెన్. ఇక స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి అవకాశమిస్తాను. చివరగా ఫాస్ట్ బౌలర్ల కోటాలో జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్‌కు కుమార్‌లకు ఛాన్స్ ఇస్తానని" కార్తీక్ పేర్కొన్నాడు. కాగా తొట్ట తొలి టీ20 వరల్డ్‌కప్ విన్నింగ్ జట్టులో భాగమైన గౌతమ్ గంభీర్, వీరేంద్ర సెహ్వాగ్‌లకు కార్తీక్ చోటు ఇవ్వకపోవడం గమనార్హం. అదేవిధంగా వరల్డ్ టీ20 నంబర్ వన్ బౌలర్ అర్ష్‌దీప్‌ను కూడా డికే పరిగణలోకి తీసుకోలేదు.

**కార్తీక్ ఎంచుకున్న ఆల్‌టైమ్ భారత టీ20 ప్లేయింగ్ ఎలెవన్**

అభిషేక్ శర్మ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, యువరాజ్ సింగ్, హార్దిక్ పాండ్యా, ఎంఎస్ ధోని (కెప్టెన్ అండ్ వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్

# పాకిస్తాన్ టూర్‌కు సౌతాఫ్రికా.. నాలుగేళ్ల తర్వాత టెస్టు సిరీస్

సౌతాఫ్రికా మెన్స్ క్రికెట్ జట్టు మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం ఈ ఏడాది ఆక్టోబర్‌లో పాకిస్తాన్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా దక్షిణఫ్రికా ఆతిథ్య పాక్‌తో రెండు టెస్టులు, మూడు వన్డేలు, టీ20ల సిరీస్‌లో తలపడనుంది. ఈ విషయాన్ని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు శనివారం ధ్రువీకరించింది. సౌతాఫ్రికా జట్టు రాక కోసం ఎదురుచూస్తున్నట్లు పీసీబీ సీఈఓ సుమైర్ అహ్మద్ సయ్యద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ఈ మల్టీ ఫార్మాట్ సిరీస్ ఆక్టోబర్ 12 నుంచి ప్రారంభం కానుంది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా జరగనుంది. ఈ సిరీస్‌తో పాక్ తమ కొత్త డబ్ల్యూటీసీ సైకిల్‌ను ఆరంభించనుంది. డబ్ల్యూటీసీ 2023-25 పాయింట్ల పట్టికలో షాన్ మసూద్ అండ్ కో ఆఖరి స్థానంలో నిలిచింది. గత సైకిల్‌లో ఆడిన 14 టెస్టులలో కేవలం ఐదింట మాత్రమే విజయం సాధించింది. కానీ ఈసారి మాత్రం ఎలాగైనా టాప్-2లో నిలవాలని పట్టుదలతో మెన్ ఇన్ గ్రీన్ ఉంది. సౌతాఫ్రికాతో సిరీస్ కోసం దాదాపు రెండు వారాల ట్రైనింగ్ క్యాంపును పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

**ముందు పాక్.. ఆ తర్వాత భారత్**



సౌతాఫ్రికా పాకిస్తాన్ పర్యటన ముగించుకుని నేరుగా భారత్‌కు రానుంది. ప్రోటీస్ జట్టు టీమిండియాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లలో తలపడనుంది. సఫారీల భారత పర్యటన నవంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. కాగా సౌతాఫ్రికా జట్టు పాకిస్తాన్ గడ్డపై టెస్టు సిరీస్ ఆడనుండడం నాలుగేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. సౌతాఫ్రికా పాక్‌తో వారి స్వదేశంలో చివరగా 2021 టెస్టు సిరీస్ ఆడింది. ప్రోటీస్ జట్టు పాక్ పర్యటన నవంబర్ 8 న ముగియనుంది.

**పాక్-దక్షిణాఫ్రికా సిరీస్ షెడ్యూల్**

తొలి టెస్టు- అక్టోబర్ 12%-%16- గడాఫీ స్టేడియం, లాహోర్
రెండో టెస్టు- అక్టోబర్ 20-24- రావల్పిండి క్రికెట్ స్టేడియం
తొలి టీ20- ఆక్టోబర్ 28- రావల్పిండి క్రికెట్ స్టేడియం
రెండో టీ20- అక్టోబర్-31- గడాఫీ స్టేడియం, లాహోర్
మూడో టీ20- నవంబర్ -1- గడాఫీ స్టేడియం, లాహోర్
తొలి వన్డే-నవంబర్-4- ఇక్బాల్ స్టేడియం, ఫైసలాబాద్
రెండో వన్డే- నవంబర్-6- ఇక్బాల్ స్టేడియం, ఫైసలాబాద్
మూడో వన్డే- నవంబర్ -8 ఇక్బాల్ స్టేడియం, ఫైసలాబాద్

# స్పోర్ట్స్

## సెప్టెంబర్ 28 బీసీసీఐ ఎన్నికలు.. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల!




భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎన్నికల తేదీ వచ్చేసింది. సెప్టెంబర్‌లోనే కొత్త కార్యవర్గంను ఎన్నుకోనున్నారు. ఈ ఏడాది జరగబోయే వార్షిక సమావేశం రోజైన సెప్టెంబర్ 28న ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహకాలు చేస్తున్నారు. ముంబైలో ఉన్న బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మీటింగ్‌లో ఎన్నికల ప్రక్రియ గురించి చర్చించనున్నారు. సెప్టెంబర్ రెండో వారంలో నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే బీసీసీఐ అధ్యక్షుడి స్థానం నుంచి రోజర్ బిన్ని వైదొలగాడు. వయసు 70 ఏళ్లు దాటడంతో అతడు బాధ్యతల నుంచి తప్పుకోగా.. కార్యదర్శిగా ఉన్న రాజీవ్ శుక్లా మధ్యంతర అధ్యక్షుడిగా వ్యవహరించనున్నాడు. అయితే.. ప్రస్తుతం బోర్డులోని సభ్యుల పదవీకాలం కూడా ముగియనున్న నేపథ్యంలో సెప్టెంబర్ 18న ఎన్నికలు జరపాలని బీసీసీఐ తీర్మానించింది. అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శితో పాటు కోశాధికారి ఎంపిక కోసం ఎన్నికలు జరుగనున్నాయి. ఈ సమావేశంలో అపెక్స్ కౌన్సిల్.. ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ కోసం గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయడంపై కూడా ఈ సమావేశంలో చర్చకు రానుందని సమాచారం. అపెక్స్ కౌన్సిల్‌లో బీసీసీఐ సాధారణ కార్యవర్గంలోని సభ్యుడు ఒకరు.. భారత క్రికెట్ అసోసియేషన్ నుంచి ఇద్దరు సభ్యులుగా ఉంటారని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.



## పుష్పరాజ్‌ను ఫాలో అవుతున్న పృథ్వీరాజ్ సుకుమారన్.. ఇంతకీ విలాయత్ బుద్ధ టీజర్ చూశారా..?

తెలుగు ప్రేక్షకులను పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ గోట్, సలార్ సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం జక్కన్న, మహేశ్‌బాబు కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబీ 29లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మాతృభాష మలయాళంతో పాటు ఇతర భాషల సినిమాలు చేస్తున్నప్పుడు కథల ఎంపికలో ఆచితూచి ముందుకెళ్తుంటాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర ప్రేక్షకులపై బలమైన ప్రభావం చూపించేలా ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కాగా ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ విడుదలకు ముస్తాబవుతోంది. తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో టీజర్ విడుదలైంది. అయితే ఈ టీజర్ చూస్తే సినిమాలో చాలా సన్నివేశాలు అల్లు అర్జున నటించిన పుష్ప సినిమాను గుర్తు తెచ్చేలా ఉన్నాయి. టీజర్ కట్ చేసిన తీరు చూస్తే ఫస్ట్ ఫ్రేమ్ నుంచి చివరి షాట్ వరకు చాలా సన్నివేశాలు పుష్ప మూవీని ప్రతిబింబించేలా ఉండటం చూడొచ్చు. అంతేకాదు టీజర్‌లో నువ్వేమైనా పుష్ప అనుకుంటున్నవా రా.. అని పోలీసాఫీసర్ అంటుంటే.. నో తను ఇంటర్‌నేషనల్.. మనం లోకల్ అని అంటున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. 2020లో మలయాళం రైటర్ జీఆర్ ఇందుగోపన్ విలాయత్ బుద్ధ అనే (మలయాళం) నవలను లాంచ్ చేశారు. ఈ నవల ఆధారంగా విలాయత్ బుద్ధ వస్తోంది. ఈ నవలకు సూపర్ క్రేజ్ రావడంతో పెద్ద సంఖ్యలో అమ్ముడైంది. ఓ స్కూల్ టీచర్ తన ఇంటి ప్రాంగణంలో అరుదైన గంధపు చెట్లను రహస్యంగా పెంచుతుంటాడు. అయితే ఓ స్మగ్లర్ కన్ను స్కూల్ టీచర్ పెంచుతున్న గంధపు చెట్లపై పడుతుంది. అయితే ఆ స్మగ్లర్ సదరు స్కూల్ టీచర్ దగ్గర చదువుకున్న మాజీ విద్యార్థి కావడం కథలో ట్విస్ట్. ఇద్దరి మధ్య ఘర్షణ కాస్తా ఊరికి.. అక్కడి నుండి మాఫియా కనెక్ట్ అయే క్రమంలో ఎలాంటి పరిణాలు చోటుచేసుకున్నాయనేది స్టోరీ. కథ, థీమ్ వేరే అయిప్పటికీ మొత్తానికి విలాయత్ బుద్ధ టీజర్‌ను గమనిస్తే మాత్రం చాలా సీన్లు పుష్ప ఫ్రాంచైజీని గుర్తుకు తెస్తాయి. మరి పృథ్వీరాజ్ సుకుమారన్ పుష్పరాజ్‌ను ఫాలో అయి పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టాలని ప్లాన్ చేశాడా..? ఏంటీ విజువల్స్ చూసిన వాళ్లు అనుకుంటున్నారు.

## బిగ్‌బాస్ 9లో నాగదుర్గ క్లారిటీ ఇచ్చిన ఫోక్ డ్యాన్సర్




తిన్నాతిరం పడతలే, ఎర్ర ఎర్ర రుమాల్ కట్టి, దారిపొంటత్తుండు, నా పేరే ఎల్లమ్మ.. వంటి పాటలతో యూట్యూబ్‌లో సెన్సేషన్ అయింది ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ నాలుగేండ్ల వయసులోనే కూచిపూడి నేర్చుకుంది. పద్నాలుండేళ్ల వయసులో పేరిణి నాట్యం నేర్చుకుంది. నృత్యకారిణిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన ఆమె నల్గొండలో నాగదుర్గ నృత్యాలయం కూడా స్థాపించింది. లాక్‌డౌన్‌లో ఆమె నటించిన తిన్నాతిరం పడతలే.. పాట వంద మిలియన్ల వ్యూస్ సాధించింది.

ఫోక్ సాంగ్స్ క్వీన్

ఆ పాటతో ఆమెకు అవకాశాలు కుప్పలుతెప్పలుగా వచ్చాయి. ఎన్నో యూట్యూబ్ సాంగ్స్‌లో అందంగా స్టెప్పులేసింది. నాని హీరోగా నటించిన శ్యామ్ సింగరాయ్‌లో నటించే ఛాన్స్ వచ్చిందట! అలాగే అశోకవనంలో అర్జున కల్యాణం మూవీలో హీరోయిన్‌గా అడిగారట! కానీ ఆ అవకాశాలను తిరస్కరించిన నాగదుర్గ.. నటన అంటే ఇష్టమే కానీ నాట్యంలో డాక్టరేట్ సాధించాలనేది నా కల అని చెప్పుకొచ్చింది. పీహెచ్‌డీ పట్టా చేతికొచ్చాకే సినిమాల గురించి ఆలోచిస్తానన్న ఈమె కలివి వనం అనే ఒకే ఒక్క సినిమాలో మాత్రం నటిచింది.

బిగ్‌బాస్‌పై ఆసక్తి లేదు

ఇంతలో నాగదుర్గ తెలుగు బిగ్‌బాస్ తొమ్మిదో సీజన్‌లో పాల్గొననుందని ప్రచారం జోరందుకుంది. ఈ ప్రచారంపై నాగదుర్గ స్పందించింది. తాను బిగ్‌బాస్ 9వ సీజన్‌కు వెళ్లడం లేదని క్లారిటీ ఇచ్చింది. ఈ షోకి వెళ్లాలన్న ఆసక్తి తనకు ఏమాత్రం లేదని తెలిపింది. కాబట్టి ఈ ప్రచారానికి ఇంతటితో ఫుల్‌స్టాప్ పెట్టమని కోరింది. అయితే త్వరలోనే ఓ పెద్ద అప్‌డేట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది.



## మళ్లీ తెలుగు డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు సిద్ధమైన ధనుష్.. హ్యాట్రిక్ కోసం ప్లానింగ్

తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో అద్భుత విజయాలు సాధిస్తుండడంతో ఇప్పుడు అందరి దృష్టి టాలీవుడ్‌పైనే ఉంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప వంటి బ్లాక్‌బస్టర్ల ప్రభావంతో ఇతర భాషల హీరోలు కూడా తెలుగులో అవకాశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ "మహానటి", "సీతారామం", "లక్కీ భాస్కర్" సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యాడు..ఇప్పుడు అదే బాటలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కూడా తెలుగు దర్శకులతో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో వచ్చిన 'సార్' మూవీ మంచి హిట్‌గా నిలవగా, ఇటీవల శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన 'కుబేర' చిత్రంతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం తమిళంలో తన దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాను రూపొందిస్తూనే, మరోవైపు కొత్త తెలుగు ప్రాజెక్ట్‌కు కూడా సైన్ చేసినట్టు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. 2018లో 'నీదీ నాదీ ఒకే కథ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వేణు ఊడుగుల, 2022లో 'విరాట పర్వం' ద్వారా విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఆ చిత్రం కమర్షియల్‌గా పెద్ద విజయం సాధించకపోయినా, వేణుకు మంచి డైరెక్టర్‌గా గుర్తింపు దక్కింది. మూడేళ్ల తర్వాత అతను మళ్లీ డైరెక్షన్ చేసేందుకు రెడీ అయ్యాడు. తాజాగా వేణు ఊడుగుల ఓ పవర్‌ఫుల్ కథతో మళ్లీ తెరపైకి వచ్చాడట. ఈ కథను కోలీవుడ్ స్టార్ ధనుష్‌కు వినిపించగా, ఆయన కథ విని వెంటనే ఓకే చెప్పినట్టు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను యూవీ క్రియేషన్స్ నిర్మించనున్నట్లు ఫిలింనగర్‌లో చర్చ నడుస్తోంది. అన్ని అనుకున్నట్లుగా సాగితే, ఈ చిత్రం గురించి త్వరలోనే అధికారిక ప్రకటన రావొచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఈటీవీ విన్‌తో కలిసి 'రాజు వెడ్స్ రాంబాబు' అనే చిత్రాన్ని నిర్మించిన వేణు, మళ్లీ డైరెక్ట్ చేయనున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'సార్', 'కుబేర' చిత్రాలతో ఇప్పటికే రెండు విజయాలను అందుకున్న ధనుష్, ఇప్పుడు వేణు ఊడుగుల దర్శకత్వంలో రూపొందబోయే ఈ కొత్త చిత్రంతో తెలుగులో హ్యాట్రిక్ హిట్ సాధించాలనే ఉద్దేశంతో ఉన్నాడని టాక్. ధనుష్ ఎలాంటి పాత్రలో కనిపించనున్నాడన్నది ప్రస్తుతం ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇదిలా ఉండగా, ఇటీవల బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ డేటింగ్‌లో ఉన్నాడని వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే.

## నాగ చైతన్య క్లాప్.. కొత్త సినిమాను ప్రారంభించిన అల్లరి నరేష్

ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటుడు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం.







## 'ప్రొద్దుటూరు దసరా' ఎంగేజింగ్‌గా ఉంది: దర్శకుడు కరుణ కుమార్

'ఓ ఘటన లేదా, వ్యక్తికి సంబంధించిన విషయాల్ని, నిజాల్ని చూపించే డాక్యుమెంటరీస్ ఉంటాయి. ఓ సరైన డాక్యుమెంటరీకి సినిమా కంటే పెద్ద రీచ్ ఉంటుంది. డాక్యుమెంటరీ అంటే ఎంగేజింగ్‌గా ఉండదని అంతా అనుకుంటారు. కానీ 'ప్రొద్దుటూరు దసరా' ఎంతో ఎంగేజింగ్‌గా, అద్భుతంగా అనిపించింది' అన్నారు దర్శకుడు కరుణ కుమార్. బాల్కనీ ఒరిజినల్స్, బుశెట్టి జువెల్లర్స్ సమర్పణలో ప్రేమ్ కుమార్ వలపల నిర్మాతగా తీసిన డాక్యుమెంటరీ 'ప్రొద్దుటూరు దసరా'. మురళీ కృష్ణ తుమ్మ ఈ డాక్యుమెంటరీని తెరకెక్కించారు. ఈ డాక్యుమెంటరీని శుక్రవారం (సెప్టెంబర్ 5) నాడు ప్రదర్శించారు. ఈ ప్రత్యేక ప్రదర్శనకు కరుణ కుమార్, విప్లవ్, మహేష్ విట్టా, ఉదయ్ గుర్రాల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. డాక్యుమెంటరీ స్క్రీనింగ్ అనంతరం.. ఈ సందర్భంగా దర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ .. డాక్యుమెంటరీ అంటే ఇలానే తీయాలి అనే నియమాల్ని బద్దలు కొడుతూ. ప్రొద్దుటూరు దసరా'ని అద్భుతంగా తెరకెక్కించారు. యశ్వంత్ నాగ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆర్ఆర్, పాట విన్నా కూడా గూస్ బంప్స్ వచ్చాయి. ఏఐని వాడుకుని గొప్పగా చూపించారు. ఇంటర్నేషనల్ వైడ్‌గా డాక్యుమెంటరీలను ఎన్నో ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శిస్తుంటారు. డాక్యుమెంటరీ అనేది దృశ్యరూపంలో ఉండే చరిత్ర. 'ప్రొద్దుటూరు దసరా'ని అద్భుతంగా తీసిన ప్రతీ ఒక్కరికీ కంగ్రాట్స్' అని అన్నారు. నిర్మాత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ... ఇప్పటి వరకు మా ఏరియా అంటే వయలెన్స్ మాత్రమే ఉంటుందని అంతా అనుకుంటూ ఉన్నారు. కానీ ఇప్పుడు మా మూలాల్లోని కథల్ని చూపిస్తాను. యశ్వంత్ మ్యూజిక్, నిఖిల్ కెమెరా వర్క్ గొప్పగా వచ్చింది. ఈ డాక్యుమెంటరీకి సహకరించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.